విశాలాంధ్ర

కృష్ణా, ఎన్టీఆర్ గుంటూరు, పల్నాడు

బుధవారం 14 మే 2025 8 పేజీలు

కమ్యూనిస్టు ఉద్యమంలో

గృహిణులే రథసారధులు

దోనేపూడి సరస్వతి 4వ వర్ధంతిలో అక్కినేని వనజ

విశాలాంధ్ర-విజయవాడ: కమ్యూనిస్టు ఉద్యమంలో గృహినిలే రథసారథులని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు అక్కినేని వనజ అన్నారు. ప్రతి మగవాడి విజయం వెనుక స్త్రీల పాత్ర వర్ణించలేనిదన్నారు. కృష్ణలంక సీపీఐ కార్యాలయం చలసాని భవన్‌లో దోనేపూడి సరస్వతి 4వ వర్ధంతి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన అక్కినేని వనజ మాట్లాడుతూ ఇండియా పాకిస్తాన్ యుద్ధంలో మహిళ ఆఫీసర్స్ ప్రపంచ ప్రజల దృష్టిని ఆకర్షించారని తెలిపారు. ముందు ఉండి సైన్యాని విడిపించడంలో ఆ ఇద్దరి మహిళల పాత్ర భారత విజయంలో అగ్రగామిగా ఉందని మహిళా శక్తిని తక్కువ అంచనా వేయరాదని అన్ని రంగాల్లో మహిళలు అగ్ర భాగాన ఉన్నారని దేశాన్ని కాపాడటంలో ప్రాణాలు త్యాగం చేసిన మురళి నాయక్ లాంటివారు మహిళా ఆఫీసర్స్ ను ఈ దేశం మరువదని వారి త్యాగాలు మరపురానివని అన్నారు పార్టీ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్ వెనుక సరస్వతి ఉండటం వల్లనే ఉద్యమంలో ఆయన పనిచేయగలిగారని సరస్వతి సేవలు ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలి కోరారు. ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య ప్రధాన కార్యదర్శి పి దుర్గా భవాని మిగతా 2 లో ...

సీపీఐ శత వార్షికోత్సవాల స్ఫూర్తితో

మౌలిక సౌకర్యాలు సాధిద్దాం

సీపీఐ గుంటూరు జిల్లా కార్యదర్శి జంగాల అజయ్‌కుమార్ పిలుపు

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : సీపీఐ శత వార్షికోత్సవాల స్ఫూర్తితో ప్రగతినగర్‌లో మౌళిక సౌకర్యాలు ఏర్పాటు చేసుకోవాలని సీపీఐ జిల్లా కార్యదర్శి జంగాల అజయ్‌కుమార్ పిలుపునిచ్చారు. గుంటూరు ప్రగతినగర్‌లో మేడే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అరుణపతకాన్ని జంగాల అజయ్‌కుమార్ ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత సంవత్సరాల నుంచి ప్రగతి నగర్ అభివృద్ధికి నోచుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు మారుతున్నా వీరి బతుకులు మాత్రం మారడం లేదని అన్నారు. ప్రగతి నగర్ ప్రాంతంలో భూ పోరాటం చేసి సుమారు 2 వేల కుటుంబాలకు ఇళ్ళ స్థలాలు పంచడం జరిగిందని గుర్తుచేశారు. ఆనాటి నుంచి నేటి వరకు రోడ్లు, విద్యుత్ తదితర మౌలిక సౌకర్యాలు మిగతా 2 లో ...

గన్నవరం విమానాశ్రయాన్ని ఏం చేస్తారు ?

సీపీఐ కృష్ణా జిల్లా కార్యదర్శి నార్ల వెంకటేశ్వరరావు

విశాలాంధ్ర-గన్నవరం : గన్నవరంలో అంతర్జాతీయ స్థాయి విమానాశ్రయాన్ని ప్రభుత్వం అభివృద్ధి చేయాలని సీపీఐ కృష్ణాజిల్లా కార్యదర్శి నార్ల వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. గన్నవరం నియోజకవర్గ పార్టీ కార్యవర్గ సమావేశం గన్నవరం పార్టీ కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన నార్ల మాట్లాడుతూ గన్నవరంలో విమానాశ్రయం ఉండగా అమరావతిలో ఐదు వేల ఎకరాలలో అంతర్జాతీయ స్థాయి విమానాశ్రయాన్ని నిర్మిస్తానని సీఎం చంద్రబాబునాయుడు ప్రకటించడం సరైంది కాదని అన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో గన్నవరం విమానాశ్రయాన్నే అభివృద్ధి మిగతా 2 లో ...

కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర-నరసరావుపేట: కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్‌ల న్యాయమైన కోర్కెలను ప్రభుత్వం పరిష్కరించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కాసా రాంబాబు కోరారు. కమ్యునిటీ హెల్త్ ఆఫీసర్ల సమ్మె శిబిరాన్ని సందర్శించిన కాసా రాంబాబు ఈ సందర్భంగా మాట్లాడుతూ కమ్యూనిటి హెల్త్ ఆఫీసర్ల స మస్యల పరిష్కారం విషయంలో ప్రభుత్వం ని ర్లక్ష్యంగా వ్యవహరించడం తగదన్నారు. ఉద్యోగ భద్రత కల్పించడంతో పాటు 23శాతం ఇంక్రి మెంట్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశా రు. ముఖ హాజరు నుంచి మినహాయింపు ఇ వ్వడంతో పాటు సీహెచ్‌వోలను రెగ్యులర్ చే యాలని కోరారు. చాలీచాలని జీతాలతో కు టుంబ పోషణ కష్టతరంగా ఉందని, అందువ ల్ల సమస్యలను ప్రభుత్వం తక్షణమే మిగతా 2 లో ...

స్వయం సహాయక సంఘాల సమాచారం

'ఎస్‌హెచ్‌జీ ప్రొఫైలింగ్'లో

ప్రిన్సిపల్ సెక్రటరీ సురేష్ కుమార్

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : రాష్ట్రంలోని పట్టణ ప్రాంతాల్లో ఉన్న స్వయం సహాయక సంఘాల సమగ్ర సమాచారాన్ని ఎస్‌హెచ్‌జీ ప్రొఫైలింగ్ యాప్ ద్వారా 99.41 శాతం గ్రూప్‌ల డేటా బేస్ సిద్ధం చేయడం జరిగిందని పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎస్.సురేష్ కుమార్ తెలిపారు. గుంటూరు జిల్లా తాడేపల్లిలోని మెప్మా ప్రధాన కార్యాలయంలో మెప్మా ప్రవేశపెట్టిన ఎంఎల్‌సీసీ మాడ్యుల్స్, మెప్మా పథకాలపై ఎస్ఎల్‌బీసీ, బ్యాంక్ ప్రతినిధులతో మిగతా 2 లో ...

గృహ నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి

22 నాటికి 910 ఇళ్లు పూర్తి చేయాలి : కృష్ణా జిల్లా ఇన్‌ఛార్జి కలెక్టర్ గీతాంజలీ శర్మ ఆదేశం

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం : రాష్ట్రంలో 3 లక్షల గృహాలను పూర్తి చేయాలన్నది ప్రభుత్వ లక్ష్యం కాగా జిల్లా లక్ష్యం 10 వేల ఇళ్ళు పూర్తి చేయాల్సి ఉందన్నారు. ఏప్రిల్ 16 తేదీన జిల్లా కలెక్టర్ సమీక్షించినపుడు ఆర్‌సి స్థాయిలో 506 గృహాలు, ఆర్ఎల్ స్థాయిలో 2,033 గృహాలు ఉన్నాయని, ఇపుడు పురోగతి పరిశీలిస్తే కేవలం 237 గృహాలు మాత్రమే పూర్తి చేయడం సరికాదని, ఇకనైనా అధికారులు, ఎంపీడీఓలు, మున్సిపల్ కమిషనర్లు, గృహ నిర్మాణంపై ప్రత్యేక దృష్టి సారించి పెండింగ్‌లో ఉన్న లే అవుట్లలో లబ్దిదారులు, ఇంజనీరింగ్ సహాయకులతో సమావేశాలు నిర్వహించి ఈ నెల 22వ తేదీ నాటికి 910 గృహాలు పూర్తి చేసేలా వారిని ప్రోత్సహించాలని కృష్ణా జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ గీతాంజలి శర్మ అన్నారు. జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో మిగతా 2 లో ...

(మొదటి పేజీ తరువాయి)

కమ్యూనిస్టు ఉద్యమంలో గృహిణులే రథసారధులు

మాట్లాడుతూ సరస్వతి ఎంతో స్నేహదాయకమైన పాత్ర అని వారి కుటుంబాల ఆప్యాయతలు కమ్యూనిస్టు ఉద్యమంలో మరువలేనివి ఆమెతో నా అనుబంధం 30 ఏళ్ల అని ఎంత ఆత్మీయంగా పలకరించే వారిని దోనేపూడి శంకర్ రాజకీయ ఉద్యమ ప్రస్థానంలో సరస్వతి పాత్ర మరువలేనిదన్నారు. సహకారంతో ముందుకు సాగారని అన్నారు. ఉద్యమంలో ప్రతి పురుషులు వెనుకమహిళలు సహకరించినదే ఉద్యమంలో క్రియాశీలక పాత్ర వహించలేరని అన్నారు. మహిళల యొక్క కృషి గృహిణిగా ఇల్లాలిగా ఉద్యమ సహచరినిగా సరస్వతి పాత్ర వహించిందని ఆమెకు ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య తరపున జోహార్లు అర్పించారు. పార్టీ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్ మాట్లాడుతూ దోనేపూడి సరస్వతి పేరుతో చారిటబుల్ ట్రస్ట్ ప్రారంభిస్తున్నామని, ట్రస్ట్ పేరుతో సరస్వతి భావజాలానికి అనుగుణంగా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. అనంతరం 200 మందికి మామిడి పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తొలుత అక్కినేని వనజ సరస్వతి చిత్రపటానికి పూలమాల వేసే శ్రద్ధాంజలి ఘటించారు. పి దుర్గాభవాని, జి కోటేశ్వరరావు, ఇస్రఫ్ రాష్ట్ర అధ్యక్షులు కాగితాల రాజశేఖర్, పార్టీ నగర సహాయ కార్యదర్శి నక్క వీరభద్రరావు, ప్రముఖ పారిశ్రామికవేత్త కోగంటి సత్యనారాయణ, కోగంటి వెంకటేశ్వరరావు, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ దోనేపూడి సాంబశివరావు, దోనేపూడి మల్లేశ్వరరావు, మహిళా సమాఖ్య నగర అధ్యక్ష, కార్యదర్శులు ఓర్సు భారతి, పంచదార దుర్గాంబ, ఏఐటీయూసీ నగర కార్యదర్శి మూలిసాంబశివరావు, చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. శ్రద్ధాంజలి ఘటించిన వారిలో పార్టీ నగర కార్యదర్శి వర్గ సభ్యులు బుట్టి రాయప్ప, అప్పురబోతు రాము కొట్టు, రమణారావు పార్టీ నాయకులు ఈమని దాము, సంగుల పేరయ్య, కొడాలి ఆనందరావు, ఏఐటీయూసీ ఆటో వర్కర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు ఎర్ర రాములు, గూడ జనార్ధన్, ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు పెండ్ర సుబ్రహ్మణ్యం, జోసెఫ్ పచ్చల శ్రీను, పత్తికాయల శివ, విజయ టాక్సీ సొసైటీ నాయకులు భూదాడ సాంబశివరావు, వాసు నరసింహులు 18 డివిజన్ చలసానినగర్ పార్టీ నాయకులు ఆంజనేయులు, నజీర్, జగన్నాథం, కూరకుల స్టాలిన్, 21 డివిజన్ పార్టీ నాయకులు పీఎం శర్మ, ఇటుకల శివ సుబ్రమణ్యం, లక్ష్మణరెడ్డి, శేషమ్మ, దేవరపల్లి వినోద్, దోనేపూడి సాయిశరణ్య, సీపీఐ నాయకులు రాయన గురునాథం, దోనేపూడి బాలు, చీకటి సైదారావు, నగర అధ్యక్ష, కార్యదర్శులు కంచర్ల భార్గవ, లంకా గోవిందరాజులు, లంకె సాయి ఏఐటీయూసీ కృష్ణ జిల్లా నాయకులు టి.తాతయ్య తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ శత వార్షికోత్సవాల స్ఫూర్తితో

మౌలిక సౌకర్యాలు సాధిద్దాం

సీపీఐ ఆధ్వర్యంలో ఆందోళనలు నిర్వహించి సాధించుకోవడం జరిగిందని చెప్పారు. పేదలకు ఉపయోగపడే స్కీములు ప్రగతినగర్‌లో సక్రమంగా అమలు జరిగేలా పాలకులు చూడాలన్నారు. ఎన్నికల సందర్భంగా ప్రగతినగర్‌కు పట్టాలిస్తామని హామీ ఇచ్చి ఓట్లు వేయించుకుని మోసం చేస్తున్నారని విమర్శించారు. ప్రగతినగర్‌కు పట్టాలు వచ్చే వరకు పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. సీపీఐ నగర కార్యదర్శి కోట మాల్యాద్రి మాట్లాడుతూ సీపీఐ సాగించిన పోరాటాల ద్వారా ప్రగతినగర్‌లో అనేక సౌకర్యాలు సాధించుకోగలిగామన్నారు. ఇంటి పన్ను తెచ్చామని, తాగునీటి సమస్యకు పరిష్కారం దొరికిందని చెప్పారు. స్వచ్ఛభారత్ కార్యక్రమంలో మరుగుదొడ్ల నిర్మాణాలు చేపించామని గుర్తుచేశారు. ఓట్లు కూడా సాధించుకున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రగతినగర్ కన్వీనర్ నూతలపాటి వెంకటేశ్వరరావు, 6వ బ్లాకు సీపీఐ కార్యదర్శి ఏసు, లక్ష్మీ, మస్తాన్ బి తదితరులు పాల్గొన్నారు.

గన్నవరం విమానాశ్రయాన్ని ఏం చేస్తారు ?

చేయాలని డిమాండ్ చేశారు. విజయవాడ పరిసర ప్రాంతాల అభివృద్ధి కూడా అమరావతి రాజధాని అభివృద్ధిలో భాగంగానే చూడాలని నార్ల అన్నారు. పార్టీ శత జయంతి ఉత్సవాల సందర్భంగా అనేక దశాబ్దాల పాటు పార్టీకి సేవలం దించిన అమరజీవులను తలుసుకునే విధంగా పార్టీ శాఖ మహాసభలు నిర్వహిం చాలని సూచించారు. పార్టీ ఘనమైన చరిత్రను ప్రజలకు, మన కుటుంబాలలోని యువకులకు తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి పెద్ది వాసుదేవరావు, ముక్కామాల ఉమామహేశ్వరావు, శనగల సుబ్బారెడ్డి, గొంది శోభనచలపతిరావు, కట్టవరపు విజయారావు, సిహెచ్ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ల సమస్యలు పరిష్కరించాలి

పరిష్కరించాలని కోరారు. పని ఆధారిత ప్రోత్సాహకాలను క్రమబద్ధీకరించాలని, ఇపిఎఫ్‌ను పునరుద్ధరించాలని, క్లినిక్ బకాయిలు వెంటనే చెల్లించి క్రమబద్ధీకరిం చాలని కోరారు. నిర్దిష్టమైన జాబ్‌చార్ట్ అందించాలని, ఎఫ్ఆర్ఎస్ నుండి సిహెచ్ఓ లను మినహాయింపు ఇవ్వాలని, హెచ్ఆర్ పాలసీ ఇంక్రిమెంట్ ట్రాన్స్‌ఫర్ పితృత్వ సెల వులు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు సాగర్, రాము,అనుపమ,మస్తాన్. శివ కోటి, కమల, మధు, భాగ్య విక్రమ్, ఆసీఫ్, శ్రీనివాస రావు, వీరనారాయణ, గాంధీ స్మారక సమితి వ్యవస్థాపకులు ఈదర గోపీచంద్, ఏఐటీయూసీ జిల్లా నాయకులు ఉప్పలపాటి రంగయ్య, చక్రవాకం సత్యనారాయణ, రాజుప్రసన్నకుమార్ పాల్గొన్నారు.

గృహ నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి

జిల్లా ఇన్చార్జ్ కలెక్టర్ గీతాంజలీ శర్మ మంగళవారం గృహ నిర్మాణ పురోగతిపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రం లోనే కృష్ణాజిల్లా గృహ నిర్మాణాల విషయంలో చాలా వెనుకబడి ఉండడంతో అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో జిల్లా గృహ నిర్మాణ అధికారి వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

కమ్యూనిస్టు పార్టీ నాయకుడు నూతక్కి మృతి

వైద్య కళాశాలకు దేహదానం

విశాలాంధ్ర-విజయవాడ: కమ్యూనిస్టు పార్టీ సీనియర్ నాయకులు కార్మికనేత నూతక్కి సీతారామయ్య(79) మరణించారు. ఏపీఎస్ ఆర్టీసీలో వివిధ హోదాల్లో ఉంటూ ఎంప్లాయిస్ యూనియన్ జోనల్ కార్యదర్శిగా, కార్మిక నాయకునిగా ఆర్టీసీ గుర్తింపు సంఘం ఎన్నికలలో గెలుపు కోసం కృషి చేశారు. ఉద్యోగ విరమణ తర్వాత సీపీఐ నగర కార్యవర్గ సభ్యునిగా పటమట ప్రాంత కమ్యూనిస్టు నాయకునిగా ప్రజా సమస్యల పరిష్కారం కోసం విశేష కృషి చేశారు. కాగా వృద్ధాప్యంతో తీవ్ర అనారోగ్యానికి గురై ఇంటికే పరిమితం అయ్యారు. ఆయనకు ఒక కుమార్తె కాగా భార్య, కుమారుడు గతంలోనే మరణించడం జరిగింది. ఫన్‌టైమ్స్‌లో ప్రతినిధిగా, పటమట సీనియర్ సిటిజన్స్ సంఘం ఏర్పాటులో విశేష కృషి చేశారు. నూతక్కి ముందస్తు కోరిక మేరకు ఆయన భౌతిక దేహాన్ని వైద్య విద్యార్థులు పరిశోధన కోసం మంగళగిరి ఎన్ఆర్ఐ వైద్య కళాశాలకు అందజేశారు. నేత్రాలను శంకర్ నేత్రనిధికి అందజేశారు.

పలువురు ప్రముఖులు నివాళి

నూతక్కి మరణ వార్త తెలిసిన వెంటనే ఆర్టీసీ కాలనీలో స్వగృహం వద్ద ఉంచిన ఆయన మృతదేహానికి సీపీఐ నగర కార్యదర్శి జి కోటేశ్వరరావు ఎర్ర జెండా కప్పి పూల దండలు ఉంచి నివాళులు అర్పించారు. ఎంపి కేశినేని చిన్ని, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్, కార్పొరేటర్ జాస్తి సాంబశివరావు, వైసీపీ నేత దేవినేని అవినాష్, సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు అక్కినేని వనజ, కృష్ణాజిల్లా కార్యదర్శి నార్ల వెంకటేశ్వరరావు, నగర సహాయ కార్యదర్శులు లంక దుర్గారావు, నక్క వీరభద్రరావు, నగర నాయకులు పంచదార్ల దుర్గాంబ, చలసాని అజయ్ కుమార్, బుట్టి రాయప్ప, కొట్టు రమణరావు, దోనేపూడి సూరిబాబు, ఈడే ప్రసాద్, కేఆర్ ఆంజనేయులు, శాఖా కార్యదర్శులు పరుచూరి అజయ్‌కుమార్, బిట్రా ధనరాజు, మోతుకూరి వెంకటేశ్వరరావు, వీరంకి గోపాలరావు, అరుణ కుమార్, లంక జానయ్య, లంక నాగమణి, సక్కుబాయి, ఎస్ కే నజీర్, ఆర్ పిచ్చయ్య, బి జమిందారు, చలపాటి వెంకటేశ్వరరావు, కోనేరు బసవేశ్వరరావు, జమ్ముల సాంబశివరావు, ఆర్టీసీ విశ్రాంత సహచరులు, కాలని సభ్యులు ఉన్నారు.

నూతక్కి కుమార్తెకు దోనేపూడి పరామర్శ

విశాలాంధ్ర-విజయవాడ : సీపీఐ సీనియర్ నాయకులు నూతక్కి సీతారామయ్య అకాల మరణం చెందటంతో మంగళవారం వారి కుటుంబ సభ్యులను, కుమార్తెను ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్ పరామర్శించారు. ఈ సందర్భంగా పార్టీ నగర సహాయ కార్యదర్శి లంక దుర్గారావు, నగర నాయకులు బుట్టి రాయప్ప, రంగుల పేరయ్య, ప్రజానాట్యమండలి సిటీ కార్యదర్శి దోనేపూడి సూరిబాబు, ఈడే ప్రసాద్, బిట్రా ధనరాజు, చీకటి సైదారావు తదితరులు పాల్గొన్నారు.

స్వయం సహాయక సంఘాల సమాచారం 'ఎస్‌హెచ్‌జీ ప్రొఫైలింగ్'లో

మంగళవారం టీఓటీ శిక్షణ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సెక్రటరీ సురేష్ కుమార్ మాట్లాడుతూ 2,74,873 గ్రూపుల డేటాను యాప్‌లో సిద్ధం చేయడం జరిగిందని, ఈ డేటాను బ్యాంకులకు అనుసంధానం చేయడం ద్వారా ఋణ మంజూరు సమయంలో నిశిత పరిశీలనకు దోహదపడుతుందన్నారు. ఇందుకోసం మెప్మా లోన్ చార్జ్ క్రియేషన్ మాడ్యుల్(ఎంఎల్‌సీసీ) రూపొందించుట జరిగిందన్నారు. ఈ డేటా బేస్ అనుసందానం చేయుట ద్వారా గ్రూపులోని సభ్యుల వివరాలు, వారి ఆధార్ నంబర్‌పై ఉన్న ఇతర ఋణాల వెరిఫికేషన్ తెలుసుకోవటం సులభతరమవుతుందని చెప్పారు. మెప్మా మిషన్ డైరెక్టర్ ఎన్.తేజ్ భరత్ మాట్లాడుతూ లోన్ ఛార్జ్ క్రియేషన్(ఎంఎల్‌సీసీ) మాడ్యూల్ యాప్ ఎలా డౌన్‌లోడ్ చేసుకోవాలి, రాష్ట్రవ్యాప్తంగా పట్టణ ప్రాంతాలలో 30 వేల మంది మహిళా పారిశ్రామికవేత్తలుగా అభివృద్ధి చేయాలని, అందులో అంతకుముందు నుంచే వ్యాపారం చేస్తున్న 10 వేల మంది మహిళలకు మరింత శిక్షణ ఇప్పించి అత్యుత్తమ వ్యాపారవేత్తలుగా, 20 వేల మంది మహిళలను కొత్త వ్యాపారవేత్తలుగా అభివృద్ధి చేయాలని మెప్మా మిషన్ డైరెక్టర్ బ్యాంకు ప్రతినిధులను కోరారు. మెప్మా ప్రవేశపెడుతున్న కొత్త కార్యక్రమాలకు బ్యాంకులు సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ టిడ్కో ఎండీ బి.సునీల్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

20న సమ్మె జయప్రదం చేయండి

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని కోరుతూ మే 20న దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని కేంద్ర కార్మిక సంఘాల ఎన్టీఆర్ జిల్లా కమిటీ నాయకులు పిలుపునిచ్చారు. మంగళవారం గాంధీనగర్ ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఏఐటీయూసీ నగర ప్రధాన కార్యదర్శి మూలి సాంబశివరావు మాట్లాడుతూ రాజ్యాంగంలో పొందుపరిచిన కార్మికుల హక్కులను, చట్టాలను రద్దు చేసి, నాలుగు లేబర్ కోడ్స్‌ను అమలుకు పూనుకోవటం దుర్మార్గ చర్య అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులు, చట్టాలు ప్రభుత్వాల భిక్ష కాదన్నారు. లేబర్ కోడ్స్ వలన కార్మికుల ప్రయోజనాలకు, అభివృద్ధి, సంక్షేమంకు నష్టదాయకమన్నారు. పని గంటల పెరుగుదల, యూనియన్ పెట్టుకునే హక్కు, పోరాడే హక్కు, సమ్మె చేసే హక్కు, ఉద్యోగ భద్రత, ఈఎస్ఐ, ఈపీఎఫ్ కోల్పోతామని ఆవేదన వ్యక్తం చేశారు. సమ్మెలో భాగంగా విజయవాడ నగరంలో వన్ టౌన్ రథం సెంటర్ నుంచి లెనిన్ సెంటర్ వరకు నిరసన, ప్రదర్శన, అనంతరం సభ నిర్వహిస్తామన్నారు. సమ్మెకు రైతు,వ్యవసాయ కార్మిక సంఘాలు మద్దతు ప్రకటించాయన్నారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా కార్యదర్శి ఈవి నారా యణ, సిఐటియు జిల్లా కే దుర్గారావు, జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు, టియుసిఐ రాష్ట్ర అధ్యక్షులు మరీదు ప్రసాద్ బాబు, ఐఎఫ్ టియు జిల్లా అధ్యక్షులు ముని శంకర్, ఎఐఎఫ్ టియు జిల్లా నాయకులు లక్ష్మణరావు, ఐఎఫ్ టియు జిల్లా అధ్యక్షులు కెవి రమణ, ఏఐటీయూసీ సిహెచ్ వి రమణ తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): విజయవాడ సూర్యారావు పేట సబ్ స్టేషన్ పరిధిలో బుధవారం విద్యుత్ సరఫరా నిలినివేస్తున్నట్లు ఏపీసీపీడీసీఎల్ కార్యనిర్వాహక ఇంజనీర్ పి.రవీంద్రబాబు పేర్కొన్నారు. ఉదయం 7:30గంటల నుంచి 11:30గంటల వరకు సీటీ సబ్ స్టేషన్ 11 కేవీ నక్కల రోడ్డు, ఫీడర్ రోడ్డు పరిధిలో నూతన లైన్ల నిర్మాణం, విద్యుత్ లైన్ల మరమ్మతులు నిమిత్తం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు పేర్కొన్నారు. విద్యుత్ నిలుపుదల ప్రదేశాలు : నక్కలరోడ్డు, చిలుకు దుర్గయ్య వీధి, గోవిందరాజులు నాయుడు వీధి, నరసింహారావు నాయుడు వీధి, వెంకటరత్నం వీధి, కాళేశ్వరరావు రోడ్డు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా అంతరాయం కలుగుతోందన్నారు. ఈ అంతరాయానికి వినియోగదారులు సహకరించాలని కోరారు.

ఏఐవైఎఫ్ జాతీయ మహాసభలు జయప్రదం చేయండి

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) 17వ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ నగర కార్యదర్శి లంకా గోవిందరాజులు కోరారు. జాతీయ మహాసభలు జయప్రదం కోరుతూ విజయవాడ తారాపేటలో షాపులు తిరిగి ప్రచారం నిర్వహించి మాస్ క్యాంపెయిన్ నిర్వహించారు. ఈ సందర్భంగా లంకా గోవిందరాజులు మాట్లాడుతూ యువతను అన్ని రకాలుగా మోసం చేస్తున్న పాలకులపై ఉద్యమించడానికి ఈ మహాసభలు వేదిక కానున్నాయని వారు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పన కోసం రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలని అందరికీ నైపుణ్యం కలిగినటువంటి విద్యా మెరుగైన వైద్యం ఉద్యోగ ఉపాధి అవకాశాల కోసం ఏఐవైఎఫ్ పోరాడుతుందని తెలిపారు. మే 15వ తేదీన నుంచి 18వ తేదీ వరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని తిరుపతి లో నాలుగు రోజుల పాటు జరగనున్నాయని, ఈ మహాసభలకు వివిధ దేశాలు, వివిధ రాష్ట్రాల నుండి ప్రతినిధులు హాజరుకానున్నట్లు,ఈ మహాసభల్లో ఆయా రాష్ట్రాలలో యువజన రంగం పట్ల పాలకులు అనుసరిస్తున్న విధానాలపై నిర్దిష్టమైన చర్చలు ఉంటాయని, అనంతరం తీర్మానాల ద్వారా భవిష్యత్తు పోరాటాలకు పిలుపునిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నగర సహాయ కార్యదర్శి శింగం శెట్టి మోహన్ ప్రసాద్, ఉపాధ్యక్షులు శీరం రవికుమార్, గంటా మమత, పి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

నేడు ఉయ్యూరుకు హోం మంత్రి అనిత

విశాలాంధ్ర-ఉయ్యూరు : రాష్ట్ర హోం శాఖ మంత్రి అనిత బుధవారం ఉయ్యూరుకు రానున్నారు. స్థానిక కాటూరు రోడ్డులో, గండిగుంట గ్రామపంచాయతీ పరిధిలో దాతల భూరి విరాళంతో ఇచ్చిన స్థలంలో నిర్మించిన ఆధునిక గ్రామీణ పోలీస్ స్టేషను ఆమె ప్రారంభించనున్నారు. ఆమెతోపాటు రాష్ట్ర డిజిపి, జిల్లా మంత్రులు, ఇన్చార్జి మంత్రులు పోలీస్ శాఖ ఉన్నతాధికారులు పాల్గొనన్నట్లు పోలీసులు తెలిపారు.

సొసైటీ కార్యదర్శి శ్రీనివాసరావు మృతి

విశాలాంధ్ర-కంచికచర్ల : కంచికచర్ల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యదర్శిగా పనిచేస్తున్న మండల శ్రీనివాస రావు (57) మంగళవారం మృతి చెందారు. కంచికచర్ల సొసైటీలో గుమస్తాగా ప్రస్థానం ప్రారంభిం చిన శ్రీనివాసరావు అకౌంటెంట్ గా కార్యదర్శిగా అంచలంచెలుగా ఎదిగారు. 37 ఏళ్ల పాటు సుదీర్ఘకాలం శ్రీనివాసరావు సొసైటీకి సేవలు అందించారు. గత కొద్ది రోజులుగా జ్వరం జలుబు దగ్గుతో బాధపడుతున్న ఆయన మంగళవారం ఉదయం అకస్మాత్తుగా శ్వాస ఆడక అస్వస్థతకు గురయ్యారు. కుమారుడు వెంటనే ఆయనను ప్రైవేటు వైద్యశాలకు తరలించగా వైద్యులు మరణించినట్లు ధ్రువీకరించారు. శ్రీనివాసరావుకు భార్య కుమారుడు కుమార్తె ఉన్నారు. వివాదరహితుడిగా పేరుగాంచిన సెక్రటరీ శ్రీనివాస రావు సొసైటీ అభివృద్ధి పథంలో పయనించేందుకు తన వంతు కృషి చేశారు. శ్రీనివాసరావు మరణ వార్త తెలియగానే కే డి సి సి బ్యాంక్ జిఎం నన్నపనేని రంగబాబు, కంచికచర్ల బ్యాంకు చీఫ్ మేనేజర్ గీతా భారతి, మేనేజర్ మౌళేశ్వరరావు, పలు సంఘాల కార్యదర్శులు, బ్యాంకు సిబ్బంది శ్రీనివాస రావు మృతదేహాన్ని సందర్శించి, నివాళులర్పించారు. ఆయన కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.

పన్నుల వసూళ్లపై దృష్టి సారించాలి

నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : నగరంలో పన్నుల వసూలుపై ప్రత్యేక దృష్టి సారించాలని నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశించారు. నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో కమిషనర్ అధ్యక్షతన మంగళవారం రెవెన్యూ సమీక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్ సృజన ఆధ్వర్యంలో వార్డ్ అడ్మిన్ సెక్రటరీలు పాల్గొని సమీక్షించారు. నగరంలోని పన్ను వసూళ్ల స్థితి, వసూలు ప్రక్రియలో ఎదురయ్యే సమస్యలు తదితర అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పన్నులు నగరాభివృద్ధికి మూలస్తంభాలని, ప్రజల నుండి రావాల్సిన పన్నులను సకాలంలో వసూలు చేయడం ప్రతి అడ్మిన్ సెక్రటరీ బాధ్యతన్నారు. ఈ సమావేశంలో అడ్మిన్ సెక్రటరీలు తమ పని సమయంలో ఎదుర్కొంటున్న సమస్యలను కమిషనర్ ధ్యానచంద్రకు వివరించాగా, సెక్రటరీలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా వారి సమస్యలను వెంటనే పరిష్కరించే దిశగా తక్షణ చర్యలు చేపట్టాలని సంబందిత అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ కమిషనర్లు హెలెన్, శ్రీనివాస్, శర్మ, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.

20న సమ్మె విజయవంతం చేయండి

విశాలాంధ్ర-మచిలీపట్నం: ప్రైవేటీకరణ విధానాలు రద్దు చేయాలని ఏఐటీయూసీ నియోజవర్గ కార్యదర్శి ఒంటిపులి లక్ష్మణరావు అన్నారు. మంగళవారం స్థానిక జ్యోతిరావు పూలే విజ్ఞాన్ కేంద్రంలో కేంద్ర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఈనెల 20వ తేదీన దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని కోరుతూ సిఐటియు నగర కార్యదర్శి బూర సుబ్రహ్మణ్యం అధ్యక్షతన సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వచ్చిన తర్వాత కార్మిక రంగాలన్నీ ధనవంతుల చేతిలోకి వెళ్లిపోవడంతో కార్మికులకు ఏ విధమైన పని భద్రత లేకపోవడంతో పాటు కార్మికుల జీవన విధానం కూడా అధ్వానంగా తయారయిందని ఆయన అన్నారు. లేబర్ కోడ్లను కుదించి కార్మికులను తీవ్ర నష్టాన్ని గురి చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈనెల 20వ తేదీన దేశ వ్యాప్తంగా చేస్తున్న సమ్మెకు కార్మికులందరూ సంఘటితమై ముందు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వై నరసింహారావు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక విధానాలను భ్రష్టు పట్టించి కార్మికుల పొట్ట కొడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా కార్మికులకు భద్రత లేకుండా పోయిందని, ఎనిమిది గంటలు పని విధానం కచ్చితంగా కొనసాగించాలని, అలాగే కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సీపీఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి ఓడుగు చైతన్య కుమార్, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు యర్రంశెట్టి ఈశ్వరరావు, చిరువోలు జయరావు, అంగర రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

PASSPORT MISSING

I, **Attaluri Deepthi, D/o. Naga Vara Prasad,** would like to inform that my passport has lost on **05-05-2025** in xerox shop at Madhura Nagar, Vijayawada. The details of the passport are as follows : **Passport Number: V4299516,** Date of Issue : **11th November 2021,** Date of Expiry : **10th November 2031** Permanent Address : D.No. 21-11/4-13, 4th Lane, Saibaba Colony, Madhura Nagar, Vijayawada Urban, NTR Dist- 520011. If anyone comes across the lost passport, please return it to the address mentioned above. Your cooperation is appreciated.

Contact Information:
Cell : 8008392153

టిడ్కో వాసులను రుణవిముక్తులను చేయాలి

విశాలాంధ్ర-గుడివాడ : టిడ్కో కాలనీ ఋణమాఫి చేసి సమస్యలు పరిష్కరించాలని టిడ్కో కాలనీ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం నిరసన చేపట్టారు. కాలనీలోని సి36 బ్లాక్, సి86, బి21, సి136, సి126, సి105, పంచవటి కాలనీ, సి6, సి41 తదితర చోట్ల 250 మంది లబ్దిదారులు ధర్నాలు నిర్వహించి నిరసన తెలిపారు. అభివృద్ధి కమిటీ ఉపాధ్యక్షులు సంబంగి రంగమ్మ మాట్లాడుతూ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఇచ్చిన హామి మేరకు ఋణమాఫి చేయాలన్నారు. మౌళిక వసతులను కల్పించాలని, ఉప్పునీటి బోరులు వేయాలని, మంచినీటిని ఓవర్ హెడ్ ట్యాంక్ నుండి అందించాలని వంటి డిమాండ్‌లను నేరవేర్చాలన్నారు. ఈ నెల 20వ తేదీన నిర్వహించే దేశవ్యాపిత కార్మికుల సమ్మె, గ్రామీణ హర్తాళ్లకు మద్దతుగా ప్రకటిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో టిడ్కో కాలనీ అభివృద్ధి కమిటీ సభ్యులు మేరమ్మ, ఎస్.ఇందిర, ఆర్.శివారాంప్రసాద్, సహాయ కార్యదర్శులు ఆర్.గణేష్, షేక్ సుబాని, ఎస్.రాంబాబు, అప్పలనాయుడు, శాంతారాం, టి. అమ్మాజీ, గాయత్రి, లక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు.

ప్రకటన

గొట్టుపల్లి రామారావు గారి కుమార్డు గొట్టుపల్లి శ్రీనివాస్, ఫ్లాట్ నెం. 404, శ్రీ లక్ష్మీ శ్రీదేవి రెసిడెన్సీ, ప్రసాదంపాడు, విజయవాడ రూరల్ మండలం, కృష్ణాజిల్లా. సంజాయిషీ పొంది యావన్మందికి తెలియజేయునది. నా క్లయింటు ది. 03-05-2025 తేదిన విజయవాడ, ప్రసాదంపాడు నుండి గురునానక్ నగర్ తన బంధువుల ఇంటికి వస్తుండగా, మార్గమధ్యములో తన బండికి తగిలించిన కవర్ పోయినది. అందులో నా క్లయింటు కొనుగోలు చేసిన ఆస్థి యొక్క లింకు డాక్యుమెంట్ నెం. 5630/1979 ఒరిజినల్ మరియు డాక్యుమెంట్ నెం. 5637/1979 ఒరిజినల్ డాక్యుమెంట్ రెండును పోయినవి. అవి ఎవరికైన దొరికిన యెడల ఈ క్రింది చిరునామాకు తెలియజేయగలరు. వాటిపై ఎవరు అయిన క్రిమినల్ సివిల్ చర్యలు తీసుకున్న నా క్లయింటును బైండు చేయజాలవు. **షెడ్యూలు: 1వ అయిటం:** రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్ ఈస్టు కుంట్లూరు గ్రామ రీ.సర్వే.నెం. 202, 203రు దాఖలా ప్లాట్ నెం.2, చ.గ.300 లేక చ.మీ.250.810లు. **తూర్పు:** ప్లాట్.నెం.3, **దక్షిణం:** రోడ్డు, **పడమర:** ప్లాటు నెం.1, **ఉత్తరం:** రోడ్డు. **2వ అయిటం:** రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్ ఈస్టు కుంట్లూరు గ్రామ రీ.సర్వే.నెం. 202, 203రు దాఖలా ప్లాట్ నెం.2, చ.గ.300 లేక చ.మీ.250.810లు సదరు ఖాళీ హద్దులు. **తూర్పు:** ప్లాట్.నెం.2, **దక్షిణం:** రోడ్డు, **పడమర:** ప్లాటు నెం.4, **ఉత్తరం:** రోడ్డు.

ఇట్లు
కాళంగి రామచంద్రరావు, అడ్వకేటు
డో.నెం.44-15-63/బి, లెనిన్ ఎదురుగా,
గుణదల, విజయవాడ-520004.
సెల్: 9392128407

డ్రైన్లలో తాగునీటి పైప్‌లైన్లు ఉండరాదు : కమిషనర్

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : ప్రజలకు తాగునీటి సరఫరా చేసే విషయంలో అశ్రద్ధ వహించరాదని, ప్రత్యేకంగా డ్రైన్లలో త్రాగునీటి పైప్లైన్లు ఉండరాదని నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశించారు. కమిషనర్ మంగళవారం నగర పర్యటనలో భాగంగా 30వ డివిజన్ దేవీనగర్, జివిఆర్ నగర్ పరిసర ప్రాంతాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా పైప్లైన్లు విడిగా పెట్టి తాగునీటి సరఫరాలో డ్రైన్లలో కలవకుండా చూసుకునేటట్టు అధికారుల చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎమినిటీ సెక్రటరీలు ప్రతిరోజు త్రాగునీటి శుద్ధి పరీక్షలు నిర్వహించటంతో పాటు వారి వారి వార్డుల్లో పర్యటించి ప్రతిరోజు నివేదికను సమర్పించాలని అధికారులను ఆదేశించారు. ద్విచక్రవారంపై వార్డు మొత్తం పర్యటించి, ఆయా వార్డుల్లోని పారిశుధ్య నిర్వహణ, చెత్త కలెక్షన్, డెమోలిషన్ వ్యర్థాల సమస్యలను పరిశీలించి వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జివిఆర్ నగర్లో నిర్మాణం జరుగుతున్న ఎలివేటెడ్ సర్వీస్ లెవెల్ రిజర్వాయర్, డ్రెయినేజీ పంపింగ్ స్టేషన్ నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు.

ఖేలో ఇండియా యూత్ గేమ్స్‌లో ఏపీకి తృతీయ స్థానం

ఖేలో ఇండియా 2025 యూత్ గేమ్స్ అండర్-18 కేటగిరీలో ఆల్ ఇండియా ఛాంపియన్‌షిప్‌లో 64 పాయింట్లతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తృతీయ స్థానంలో నిలిచిందని నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర తెలిపారు. ఈ విజయం సాధించడంలో కీలకపాత్ర పోషించిన అండర్-18 స్విమ్మర్లు తీర్థ సామదేవ్, దేవ గణేష్, యజ్ఞ సాయిలను నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో కమిషనర్ మంగళవారం ధ్యానచంద్ర అభినందించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్విమ్మింగ్‌లో సాధించిన ఘనత రాష్ట్రం గర్వించదగ్గ విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ డైరెక్టర్ డాక్టర్ లత, ఎన్టీఆర్ జిల్లా స్విమ్మింగ్ అసోసియేషన్ సెక్రటరీ ఐ.రమేష్, కృష్ణా జిల్లా స్విమ్మింగ్ అసోసియేషన్ సెక్రటరీ వి.వినోద్, సహాయక కోచ్ నితీష్ ఇతర కోచ్‌లు పాల్గొన్నారు.

బాలల హక్కులు సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత



విశాలాంధ్ర,ఉయ్యూరు : బాలల హక్కులు బాలల సంరక్షణ పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని కాటూరు మహిళా సంరక్షణ కార్యదర్శి అనూష సూచించారు మండలంలోని కాటూరు అంగన్వాడి కేంద్రంలో జరిగిన కిషోరి వికాసం వేసవి శిక్షణ తరగతుల భాగంగా బాల బాలికలకు మంగళవారం అవగాహన కల్పించారు. బాలల హక్కుల పరిరక్షణపై ఐక్యరాజ్యసమితి సమావేశాలు నిర్వహించి బాలల హక్కులకు భంగం వాటిలకొండ సంరక్షించాలని ఆదేశించారని వివరించారు ఈ క్రమంలో అన్ని ప్రాంతాల్లోనూ ఎత్తువై శుభాలకు అంగన్వాడి కేంద్రాల ద్వారా అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. నేటి పరిస్థితుల్లో యుక్త వయసు బాలలు ఎలాంటి చెడు వ్యసనాలకు బానిసలుగా మారకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మండలంలోని బోల్లపాడు అంగన్వాడి కేంద్రాల్లోనూ కిషోరి వికాసం వేసవి శిక్షణ కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు ఇందిర, జయచింత, ఝాన్సీ లక్ష్మి, రజిని, రత్నకుమారి స్వర్ణకుమారి అమల, లత,నిర్మల జ్యోతి, మెర్సి, కిషోరబాలికలు పాల్గొన్నారు.

NANDIGAMA MUNICIPALITY

E-Procurement Tender Notice

Roc No : 798/2024/E1 **Dt : 13-05-2025**

S. No.	Name of the Work	Grant	Estimate Amount
1	Desiltation of major and minor drains at various places in 1st, 2nd, 7th, 8th, 17th, 18th, 19th and 20th wards in Nandigama Municipality	BPS 2019 & LRS 2020	Rs. 15,00,000/-

Note:
All rights are reserved to the Commissioner to cancel or Reject the tenders without any reasons (As per G.O.Ms No.94, Dt.01-07-2003 I & CAD) Further details can be seen @ 'e' procurement market place @www.tender.apeprocurement.gov.in
Download of bid documents starts from : 14-05-2025@11.00 A.M
Last Date /time for receipt of tenders on : 17-05-2025 @11.00 A.M
Bid Closing on : 17-05-2025 @ 5.00 P.M
Contact No: 9490781856, 8341509213

Commissioner,
Nandigama Municipality

యథేచ్ఛగా మట్టి దందా...!

- అధికార పార్టీ నేతలదే హవా...
- నిర్మాణానికి మట్టి లేక ఇబ్బందులు
- పట్టించుకోని అధికారులు

విశాలాంధ్ర, విస్సన్నపేట : విస్సన్నపేటలో మట్టి, గ్రావెల్ దందా కొనసాగుతూనే ఉంది. అధికారపార్టీ నేతల హవా సాగుతోందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఏ రాజకీయపార్టీకి చెందని వారు అధికారులను అనుమతి కోరినా అందని దుస్థితి తలెత్తుతుండగా, అధికారపార్టీ నేతల హామీతో అధిక ధరలకు మట్టి కొనుగోళ్లు సాగుతున్నాయి. నా పొలం మట్టి దిబ్బగా మారగా, నా ఇంటికి మట్టి అవసరమై ఉంది. నా పొలానికి సంబంధించిన అన్ని ధృవీకరణలు, అధికారులకు సమర్పించి ఈ మట్టిని నా ఇంటికి మాత్రమే తరలిస్తానని, అందుకు అయ్యే వ్యయం భరిస్తానని చెప్పినా, అనుమతి లభించలేదు సరికదా, అధికారపార్టీ నేతల నుంచి బెదిరింపులు వచ్చాయి. మా గ్రామంలోనే రెండు చెరువుల్లో ఇష్టానుసారం రోజుల తరబడి మట్టి తరలింపు సాగుతున్నా, పట్టించుకోని పరిస్థితి నెలకొంది. ఇది విస్సన్నపేట మండలంలోని తాతకుంట్ల పంచాయతీ గౌరంపాలెం గ్రామానికి చెందిన

విస్సన్నపేట మండలంలో సాగుతున్న మట్టి తరలింపు

ఒక రైతు ఆవేదన.

పేద కుటుంబానికి చెందిన మేము ఇంటి నిర్మాణం కోసం ఖాళీస్థలంలో మట్టి పోసుకుందామంటే అధికారపార్టీ నేతల అనుచరుల నుంచి మాత్రమే పొందాల్సి వచ్చింది. ట్రక్కు మట్టి తరలింపుకు రూ.200 నుంచి రూ.300కు మించి బాడుగ ఉండగా, ఇక్కడ కనీసం రూ.600 నుంచి రూ.వెయ్యి వరకు వసూలు చేస్తున్నారు. అంత మొత్తం చెల్లించుకోలేని పరిస్థితిలో పనులు ఆపుకున్నాను. ఇది సాక్షాత్తు మండల కేంద్రంలోని ఒక దిగువ మధ్యతరగతి వ్యక్తి ఆందోళన. విస్సన్నపేట మండలంలో మట్టి, గ్రావెల్ కావాలంటే స్థానిక ప్రజాప్రతినిధుల అనుమతి ఉండాల్సిందేనన్న విషయాలకు పై రెండు సంఘటనలు నిదర్శనంగా కనిపిస్తున్నాయి. కొన్ని గ్రామాల్లో అధికారపార్టీ నేతలు పేద, మధ్యతరగతి వర్గాల అవసరాలకు అందుబాటులో ఉండేలా తక్కువ ధరల్లో మట్టిని అందుబాటులో ఉంచుతున్నా, రాజకీయ కారణాల రీత్యా అందరికీ అందని ద్రాక్షగా మారుతోంది. మరికొన్ని గ్రామాల్లో రెట్టింపు బాడుగలు వసూలు చేస్తూ, అడ్డగోలు దోపిడీ సాగుతోందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఇటు అధికారులు మాత్రం ఎన్ని విమర్శలు వచ్చినా, మట్టి, గ్రావెల్ తరలింపు దారులపై చర్యలు తీసుకోకపోవటం వారిపై పైస్థాయిలో అధికారపార్టీ నుంచి వస్తున్న తీవ్ర ఒత్తిళ్లే కారణమని తెలుస్తోంది.

వడ్డెర ఓబన్న విగ్రహావిష్కరణ

విశాలాంధ్ర-వీరులపాడు : బీసీల అభివృద్ధి కూటమి ప్రభుత్వం తోనే సాధ్య మని ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య అన్నారు. మంగళవారం మండల కేంద్రం జుజ్జూరు గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన వడ్డెర ఓబన్న విగ్రహావిష్కరణకు ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆమె మాట్లాడుతూ మొదటి తరం స్వాతంత్ర్యోద్యమంలో బ్రిటిష్ వారిని ఎదురించి పోరాడిన వీరులలో వడ్డెర ఓబన్న ఒకరని ఆమె కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ వడ్డెర డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్లెల ఈశ్వర్, ఆంధ్రప్రదేశ్ ఒడియ రాజుల సంక్షేమ అధ్యక్షులు బత్తుల నాగేశ్వర్, విగ్రహ దాత డాక్టర్ తమ్మిశెట్టి రాంబాబు, మాజీ వైస్ ఎంపీపీ తమ్మిశెట్టి వీరబాబు, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల కోసం దరఖాస్తులు

విశాలాంధ్ర-కూచిపూడి : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జీవో నెంబర్ ఎంఎస్ నెంబర్ 23 తేదీ 2025 జనవరి 27 ప్రకారం 'అందరికీ గృహాలు' కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో మూడు సెంట్లు వివేక స్థలాలు పొందడానికి మొవ్వమండలంలోని అర్హులు దరఖాస్తులు సచివాలయంలో చేసుకోవాలని తహశీల్దార్ కే మస్తాన్ మంగళవారం పేర్కొన్నారు. దరఖాస్తుదారులు తెల్ల రేషన్ కార్డు కలిగి ఉండి బిపిఎల్ కుటుంబానికి చెందినవారై ఉండాలని, సొంత ఇల్లు గానీ స్థలం గాని కలిగి ఉండరాదని, కేంద్ర/ రాష్ట్ర ప్రభుత్వాల నుంచి గతంలోనివేశన స్థలం పొందిఉండరాదని, గతంలో గృహ నిర్మాణ పథకం కింద ఇల్లు పొంది ఉండరాదని, అర్జీదారుడు చెల్లుబాటు అయ్యే ఆధార్ కార్డు కలిగి ఉండాలని, మాత్రమే అర్జీలు అందజేయాలని పేర్కొన్నారు. అలాగే రైస్ కార్డు కోసం త్వరగా చేసుకోవాలని లబ్ధిదారులకుసైతంప్రభుత్వ నిబంధనలను వివరిస్తూ ఆ మేరకు అర్హులైన వారే అర్జీలు సచివాలయంలో దాఖలు చేసుకోవాలని వెల్లడించారు.

కిషోరీ బాలికలను సంరక్షించుకుందాం

విశాలాంధ్ర-బంటుమిల్లి :- మహిళలపై జరుగుతున్న దాడులు, అత్యాచారాల నుండి కిషోరి బాలికలను సంరక్షించుకుందాం, అక్రమరవాణాన్ని అడ్డుకుని స్త్రీజాతిని కాపాడుకుందామంటు బంటుమిల్లి మహిళా పోలీస్ అధికారిణి కృష్ణవేణి పిలుపునిచ్చారు. బంటుమిల్లి ఎస్టి ఏరియా అంగన్వాడీ కేంద్రం వద్ద మంగళవారం కిశోర్ బాలికల సంరక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. కృష్ణవేణి మాట్లాడుతూ ఆడపిల్ల భవిష్యత్తును కాపాడుకోవడం సామాజిక బాధ్యతగా భావించి ప్రతి ఒక్కరూ బాల్యవివాహాల నిర్మూలనకు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

బాల బాలికల హక్కులపై సమావేశం

విశాలాంధ్ర-పెదపారుపూడి : కిషోరి వికాసం బాల బాలికల హక్కులపై సమావేశం మండలంలోని దూళ్లవానిగూడెం అంగనవాడి కేంద్రంలో మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా ఐసిడిఎస్ మండల సూపర్వైజర్ జి. అరుణ కుమారి పాల్గొని మాట్లాడుతూ 15 సంవత్సరాలు నుండి 18 సంవత్సరాల వరకు కిషోర్ బాల బాలికలకు తమ తమ హక్కు లపై వివరించారు, ఈ కార్యక్రమంలో అంగనవాడి కార్యకర్త జయప్రద, వైద్య సిబ్బంది, సచివాలయ మహిళా పోలీసు, కిషోరి బాలికలు, పాల్గొన్నారు.

గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన తరగతులు

విశాలాంధ్ర-కంచికచర్ల : శాఖ గ్రంథాలయంలో మంగళ వారం వేసవి విజ్ఞాన తరగతులు నిర్వహించారు. క్రాఫ్ట్ మాస్టర్ ఎం కనకారావు క్రాఫ్ట్ వర్క్ చేయించినారు, డ్రాయింగ్ మాస్టర్ నీలం సర్వేశ్వరరావు డ్రాయింగ్ నేర్పినారు, కంచికచర్ల జిల్లా పరిషత్ హై స్కూల్ తెలుగు మాస్టర్ ఎస్కే ఇస్మాయిల్ విద్యార్థులకు కరెంట్ అఫైర్స్ ని వివరించారు, ఈ కార్యక్రమాన్ని గ్రంథాలయ అధికారి అల్లూరు రామచంద్రుడు పర్యవేక్షించినారు.

హామీని నిలబెట్టుకున్న ప్రభుత్వం : ఎమ్మెల్యే సౌమ్య

విశాలాంధ్ర-వీరులపాడు : ఎన్నికల సందర్భంగా ఇచ్చిన మాట ప్రకారం మండల కేంద్రం జుజ్జూరులో బీసీ ఐక్యవేదిక నిర్మించి స్థానిక శాసనసభ్యులు తంగిరాల సౌమ్య మంగళవారం ప్రారంభించారు. గత ఏడాది జరిగిన సాధారణ ఎన్నికల ప్రచారంలో భాగంగా బీసీ కాలనీలో బీసీ ఐక్యవేదిక నిర్మాణం చేపడతామని హామీ ఇచ్చారు. దీంతో గ్రామానికి చెందిన వీరులపాడు మండల డీసీ చైర్మన్ కాపా రాంబాబు, కంభంపాటి గోపాల్ రావుల ఆర్థిక సాయంతో రూ.2 లక్షలతో బీసీఐకి వేదికను నిర్మించారు. ఈ ఐక్యవేదికను స్థానిక తంగిరాల సౌమ్య మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కూటమి నేతలు ఎప్పుడూ ముందుంటారని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కొండ్రగుంట శ్రీనివాస్, దాములూరి మధుసూదన్ రావు, ఎర్రగుంట కృష్ణారావు, కొమ్మూరి శేషు, మాజీ వైస్ ఎంపీపీ తమ్మిశెట్టి వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

'పది' విద్యార్థినులకు నగదు ప్రోత్సాహకాలు

విశాలాంధ్ర-కూచిపూడి : ఈఏడాది మార్చి నెలలో జరిగిన పదవ తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణులైమండల స్థాయిలో మొదటి మూడు స్థానాల్లో నిల్చిన విద్యార్థులకు మంగళవారం ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా నగదు ప్రోత్సకాలను అందజేశారు. పామర్రు కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో నగదు, శాలువాలతో సత్కరించి, ప్రశంసా పత్రాలు ఇచ్చారు. మొవ్వ మండలంలో మొదటి స్థానం, మూడవ స్థానం పొందిన కాజ శ్రీ పేకేటి నర్సారెడ్డి జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థినులైనఆర్. చైత్ర శివ నాగసాయి శ్రీ(575/600), కొల్లూరు సంజన (572/600)లకు రూ.5 వేలు, రూ.3 వేలు ప్రశంసాపత్రాలు అందజేశారు. అలాగే రెండవ స్థానం పొందిన నిడుమోలు జెడ్పీ విద్యార్థిని తోట జ్ఞాన శ్రీవల్లి(574/600)కు రూ.3 వేలు ప్రశంసాపత్రాన్ని ఇచ్చారు.

బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థను నిరోధించాలి

విశాలాంధ్ర-చల్లపల్లి : బాల కార్మిక వ్యవస్థను, బాల్య వివాహాలను నిరోధించటం 14 సంవత్సరాలలోపు పిల్లలను తప్పనిసరిగా పాఠశాలకు పంపి చదివించేలా ప్రతి ఒక్కరూ కృషిచేయాలని చల్లపల్లి సచివాలయం 1 మహిళా సంరక్షణ కార్యదర్శి వేమూరి లావణ్య అన్నారు. కిశోర వికాసం వేసవి శిక్షణా తరగతుల్లో భాగంగా స్థానిక సచివాలయం పరిధిలోని పార్వతమ్మతోటలోని అంగన్వాడీ కేంద్రంలో మంగళవారం బాలల హక్కుల రక్షణ, ఫోక్సో చట్టం పరిధిలో వచ్చే వివిధ అంశాలు, పరిణామాలపై అవగాహన కల్పించారు. బాల కార్మికుల నిషేధ చట్టం ప్రకారం 18 సంవత్సరాలలోపు పిల్లలను శారీరక శ్రమ కలిగే పనులు చేయించటం నిషేధమనీ, అలా ఎవరైనా చేస్తే శిక్షార్హులవుతారని సూచించారు. 18 సంవత్సరాల లోపు బాలికలకు, 21 సంవత్సరాల లోపు బాలురకు వివాహాలు చేయటం కూడా నేరంగా పరిగణించబడతాయని తెలిపారు. కార్యక్రమంలో ఏఎన్ఎం ఝాన్సీ, అంగన్వాడీ టీచర్లు గంగాభవాని, ఈశ్వరి, శివసాయికుమారిలు పాల్గొన్నారు.

పశువుల దాణా పంపిణీ

విశాలాంధ్ర-పెడన : పట్టణంలో పశు పోషకులకు 50 శాతం రాయితీపై పశువుల దాణాను స్థానిక ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్, వెటర్నరీ డాక్టర్ ఆధ్వర్యంలో పట్టణ పశు వైద్యశాలలో మంగళవారం పశువులకు దాణ పంపిణీ చేశారు. ఈ దాణాలో 25 శాతం మాంసకృత్తులు ఉంటాయని పశు వైద్యాధికారి పశు పోషకులకు వివరించారు. రాయితీపై పశు గ్రాస విత్తనాలు, బీమా సౌకర్యం కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పెడన జడ్పీటీసీ అర్జ నగేష్, పెడన మండల టిడిపి పార్టీ అధ్యక్షుడు శలపాటి వీర ప్రసాద్, మండల ప్రధాన కార్యదర్శి శిరం ప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

17 నుంచి శ్రీ వెంకటేశ్వర స్వామి వార్షికోత్సవం

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ మండలం పెదసనగల్లులో శ్రీ లక్ష్మీ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామిసప్తాదశ(17వ) వార్షిక బ్రహ్మోత్సవాలు ఈనెల 17 నుంచి 20 వరకు ఉంటాయని దేవ స్థానం ధర్మకర్తలమండలి అధ్యక్షురాలు సూరపునేని గంగాభవాని మంగళవారం తెలిపారు. 17న అంకురార్పణ, అగ్ని ప్రతిష్టలతో ప్రారంభమౌతుంది. 18న చతుర్దశ కలశస్నపన, వెంకటేశ్వరస్వామి తిరుకళ్యాణ మహోత్సవం నిర్వహిస్తారు. 19న శ్రీ లక్ష్మీ నరసింహ హోమం, అమ్మవారికి సామూహిక కుంకుమార్చన, కళ్యాణ మూర్తుల గ్రామోత్సవం, 20న చక్రస్నానం, ద్వాదశప్రదక్షిణలు, పవళింపు సేవ నిర్వహిస్తారు. శ్రీ వైఖానస ఆగమప్రవర దీవి ఉదయకుమార్ (పెనుమూడి) బ్రహ్మత్వంలో నిర్వహించే ఈ కార్యక్రమాలకు ఆస్థాన అర్చకులు అగ్ని మాత్రం శ్రీనివాసచార్యులు సహకరించనున్నట్లు సూరపనేని గంగాభవాని పేర్కొన్నారు.

పేదల దుకాణాల తొలగింపును అడ్డుకున్న టీడీపీ శ్రేణులు

విశాలాంధ్ర-తుళ్లూరు: రాజధాని అమరావతి పరిధిలోని తుళ్లూరులో మంగళవారం ఉద్రిక్తత నెలకొంది. తుళ్లూరు-గుంటూరు రహదారి పక్కన జీవనం సాగిస్తున్న పేదల చిన్నచిన్న దుకాణాలను తొలగించేందుకు సి.ఆర్.డి.ఎ అధికారులు, రెవెన్యూ సిబ్బంది, పోలీసులతో కలిసి చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో జెసిబి తో ఒక నిర్మాణంలో ఉన్న చిల్లర దుకాణాన్ని తొలగించగా, మిగతా దుకాణాల తొలగింపునకు స్థానిక పేదలు, టిడిపి నాయకులు అడ్డుగా నిలిచారు. "బతుకు దెరువు కోసం పెట్టుకున్న చిన్న దుకాణాలను కూల్చుతారా? గుడి, బడి పక్కన మద్యం దుకాణాలకు ఎలా అనుమతి ఇచ్చారు?" అంటూ అధికారులను నిలదీశారు. చిల్లర దుకాణాల్లో మద్యం అమ్ముతున్నారన్న తప్పుడు ఫిర్యాదుతో తమపై చర్యలు తీసుకోవడం అన్యాయమని వారు వాదించారు. స్థానిక అయ్యన్న చెరువు కాలనీకి చెందిన కొంతమంది పేదలు తమ జీవనోపాధికోసం రహదారి పక్కన దుకాణాలు ఏర్పాటు చేసుకున్నారు. అయితే, ఆ ప్రాంతంలో ఉన్న ఆంజనేయ స్వామి గుడికి కేటాయించిన స్థలాన్ని ఆక్రమించి మద్యం విక్రయిస్తున్నారని వచ్చిన ఫిర్యాదుతో అధికారులు చర్యలు చేపట్టారు. దీనికి తీవ్రంగా స్పందించిన టిడిపి నాయకులు, ముందుగా గ్రామంలో ఉన్న పెద్ద స్థాయి ఆక్రమణలపై చర్యలు తీసుకోండి. పేదల జోలికి వస్తే ఊరుకోం.. అంటూ హెచ్చరించారు. ఈ సందర్భంగా టిడిపి యువత మండల అధ్యక్షులు మూల్పూరి నరేష్, గూడపాటి శ్రీకాంత్, కొమ్మినేని అప్పారావు, మేరిగ నాగేశ్వరరావు అధికారులను నిలదీయగా, వారితో వాగ్వివాదం చోటు చేసుకుంది. పరిస్థితి ఉద్రిక్తంగా మారటంతో అధికారులు అక్కడి నుంచి వెళ్లిపోయారు. అంతకుముందు వచ్చిన టిడిపి నేతలు దామినేని శ్రీనివాసరావు, ధనేకుల సుబ్బారావు, పుట్టి రామచంద్రరావు దుకాణదారులతో మాట్లాడి పూర్తి మద్దతు తెలిపారు.

వార్డులను పరిశీలించిన ఛైర్‌పర్సన్

విశాలాంధ్ర-తెనాలి : పురపాలక సంఘ పరిధిలోని 7,9,10, 1,40 వార్డులలో జరుగుతున్న శానిటేషన్ పనులను మున్సిపల్ ఛైర్‌పర్సన్ తాడిబోయిన రాధిక పరిశీలించారు. గురవయ్య కాలనీలోని జంపని పంటకాలువ పూడికలు తీయుట గురించి శానిటేషన్ సిబ్బందికి తగిన సూచనలు సలహాలిచ్చారు. 10వ వార్డు పూలే కాలనీ ప్రజలు మంచినీటి సమస్య గురించి చెప్పగా ఆ సమస్యను వెంటనే పరిష్కరించాలని ఏఈకి ఆదేశాలు జారీచేశారు. అనంతరం పొట్టి శ్రీరాములు మున్సిపల్ పార్కును సందర్శించి అంబేద్కర్ లైబ్రరీ, కమిటీ హాలులను వాటిలో అవసరమగు పనులపై అసిస్టెంట్ ఇంజనీర్ సూరిబాబుకు సూచనలు జారీ చేశారు. కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ అధికారి సాంబశివరావు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పుస్తకాలు అందజేత

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : వేసవి విజ్ఞాన తరగతులలో భాగంగా స్థానిక అరండల్‌పేటలోని జిల్లా కేంద్ర గ్రంథాలయ సమావేశ మందిరంలో మంగళవారం ఉదయం 8 గంటల నుంచి 11 గంటల వరకు విద్యార్థులకు స్టోరీ టెల్లింగ్, స్టోరీ రీడింగ్, ఇన్ డోర్ గేమ్స్ ఆడించారు. అశోక చక్రవర్తి, గౌతమ బుద్ధుని జీవచరిత్రలను భారతి విద్యార్థులకు వివరించారు. అదేవిధంగా ఎస్‌కే షరీఫ్ జనరల్ నాలెడ్జ్ తరగతులు చెప్పారు. ఈ వేసవి విజ్ఞాన తరగతులకు 22 మంది విద్యార్థులు హాజరయ్యారు. అనంతరం విద్య ఫౌండేషన్ వ్యవస్థాపకులు బీవీ ప్రసాద్ లింగం విద్యార్థులు చదువుకునేందుకు స్వాతంత్ర సమరయోధుల పుస్తకాలు, నోటు పుస్తకాలు, పెన్నులు బహుమతిగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపగ్రంథపాలకురాలు కె.ఝాన్సీ లక్ష్మి, లైబ్రేరియన్స్ కె.చిన్నపరెడ్డి, ఎన్.నాగిరెడ్డి, ఇ.శాంతి భాయి, జి.అచ్చమ్మ పాల్గొన్నారు.

ఇంజినీరింగ్ ఫలితాలు విడుదల

విశాలాంధ్ర-మంగళగిరి : ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం పరిధిలోని ఇంజనీరింగ్ కళాశాలల 3/4 మొదటి సెమిస్టర్ పరీక్ష ఫలితాలను మంగళవారం ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణ అధికారి ఆలపాటి శివ ప్రసాదరావు విడుదల చేశారు. 82 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు ఆయన తెలియజేశారు. విద్యార్థులు పునః మూల్యాంకనం కోసం ఈ నెల 21 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని ఆయన తెలిపారు. పరీక్షా ఫలితాలు, పరీక్షల సమగ్ర సమాచారం www.anu.ac.inలో లభ్యమవుతుందని శివప్రసాదరావు పేర్కొన్నారు.

అన్నదాత సుఖీభవ పథకానికి నమోదు చేసుకోవాలి



విశాలాంధ్ర-పెదకాకాని : రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అన్నదాత సుఖీభవ పథకం కార్యక్రమం మండలంలోని అన్ని గ్రామాల్లో ఉన్న రైతు సేవా కేంద్రాల్లో నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారిణి పి.సంధ్యారాణి తెలిపారు. మండల వ్యవసాయ కార్యాలయంలో మాట్లాడుతూ పట్టాదారు పాస్ పుస్తకాలు, 1బి అడంగల్ ఆధార్ జిరాక్స్ కాపీలతో రైతు సేవా కేంద్రాలలో తమ పేర్లను ఈ నెల 20వ తేదీలోపుగా నమోదు చేసుకోవాలని తెలిపారు.

15, 16 తేదీల్లో ల్యాండ్ రికార్డ్ డిజిటలైజేషన్‌పై వర్క్ షాప్

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: జాతీయస్థాయిలో జరుగుతున్న కేంద్ర గ్రామీణ అభివృద్ధి శాఖ వర్క్ షాప్ ఈసారి గుంటూరు కేంద్రంగా జరగబోతుంది. గ్రామీణ అభివృద్ధి కమ్యూనికేషన్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ ప్రయత్నం కారణంగా ఈ వర్క్ షాప్ రెండు రోజులు పాటు గుంటూరులో జరగబోతుంది. వివరాల్లోకి వెళితే... దేశంలోని ప్రతీ పౌరుడికి ఆధునిక సాంకేతికతతో కూడిన భూ రికార్డులను అందించడమే చేయంగా కేంద్ర ప్రభుత్వం పనిచేస్తుంది. డిజిటల్ ఇండియా ల్యాండ్ రికార్డ్స్ ఆధునీకీకరణ కార్యక్రమం చేపట్టింది. ఇందులో భాగంగా ఉద్దేశించి కేంద్ర గ్రామీణ అభివృద్ధి శాఖ రెండు రోజుల వర్క్ షాప్ ను ప్రజల ముందుకు తీసుకురానుంది. గుంటూరులోని స్థానిక ఐటిసి వెల్కమ్ హోటల్లో మే నెల 15, 16వ తేదీల్లో ఈ వర్క్ షాప్ ను కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తుంది. ఈ కార్యక్రమానికి కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్, ఏపీ రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ గారు, ఏపీ రెవెన్యూ ప్రత్యేక ప్రధాన సెక్రటరీ జయలక్ష్మి, కేంద్ర గ్రామీణ అభివృద్ధి శాఖ సెక్రటరీ మనోజ్ జోషి, వివిధ రాష్ట్రాలు కేంద్ర పాలిత ప్రాంతాల నుంచి ఇతర అదనపు సెక్రటరీలు, జాయింట్ సెక్రటరీలు, డైరెక్టర్లు కూడా ఈ కార్యక్రమానికి హాజరుకానున్నారు.

శ్మశాన వాటిక నీటి సమస్యకు పరిష్కారం

విశాలాంధ్ర-తాడేపల్లి : చిర్రావూరు గ్రామ హిందూ స్మశాన వాటికలో ఉన్న వాటర్ బోరు వైర్లను ఇటీవల దొంగలు కత్తిరించారు. దానివల్ల చిర్రావూరు గ్రామంలో ఎవరు మరణించిన అక్కడ వాటర్‌కు ఇబ్బంది కలుగుతుంది. ఈ సమస్యను నియోజకవర్గ వ్యవసాయ సంఘ కార్యదర్శి పోకల పాములు, సీనియర్ నాయకులు టంకసాల గోపాలరావు కలసి మంగళగిరి మార్కెట్ యార్డ్ డైరెక్టర్ వీరిశెట్టి శ్రీనివాసరావు దృష్టికి తీసుకువెళ్లారు. వెంటనే మంగళగిరి మార్కెట్ యార్డ్ డైరెక్టర్ వీరిశెట్టి శ్రీనివాసరావు, మంత్రి నారా లోకేష్ స్ఫూర్తితో బోర్‌కు కావలసిన పరికరాలు సొంత ఖర్చుతో తెప్పించి మరమ్మత్తు చేయించి వాటర్ సమస్యను పరిష్కరించారు. ఈ సందర్భంగా చిర్రావూరు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

నిత్యాన్నదాన పథకానికి విరాళం

విశాలాంధ్ర-పెదకాకాని : పెదకాకాని మండలం, తక్కెళ్లపాడు గ్రామస్తులు బైరపనేని జయమ్మ జ్ఞాపకార్థం భర్త బైరపనేని నరసింహారావు, వారి కుమారులు సీతారామయ్య, మల్లికార్జునరావు మంగళవారం దేవస్థాన నిత్య అన్నదాన పథకమునకు రూ.1 లక్ష విరాళం అందించినట్లు ఆలయ ఉప కమిషనర్, కార్యనిర్వహణాధికారి గోగినేని లీలాకుమార్ తెలిపారు. ఆలయ అభివృద్ధికి, నిత్య అన్నదాన పథకమునకు భక్తులు విరివిగా విరాళము సమర్పించి ఆలయ అభివృద్ధికి సహకరించవలసిందిగా ఉప కమిషనర్ భక్తులకు విజ్ఞప్తి చేశారు. దాతలకు ప్రత్యేక దర్శనం, వేద ఆశీర్వచనం చేయించి శ్రీ స్వామివారి శేషవస్త్రంతో సత్కరించి చిత్రపటం అందజేశారు.

సీబీఎస్ఈ పది ఫలితాల్లో భాష్యం బ్లూమ్స్ విజయభేరి

500 మార్కులకు 492 మార్కులతో సంచలనం

విశాలాంధ్ర-గుంటూరు సిటీ : సీబీఎస్ఈ (సీబీఎస్ఈ)-2025 టెన్త్ ఫలితాలలో భాష్యం బ్లూమ్స్ విద్యార్థులు సంచలన ఫలితాలు నమోదు చేశారని భాష్యం విద్యా సంస్థల ఛైర్మన్ భాష్యం రామకృష్ణ పేర్కొన్నారు. మంగళవారం విడుదలైన ఫలితాలలో ప్రతిభ చూపిన విద్యార్థులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ భాష్యం బ్లూమ్స్ విద్యార్థి ఎస్‌కెఎం శ్రీహర్ష 500 మార్కులకు గానూ 492 మార్కులు సాధించి భాష్యంకు గర్వకారణంగా నిలిచారన్నారు. ఎ.సాయి నిఖిత 490, టి.అనీష్ 489, బి.లిఖిత్ మనోఘ్న 488, పి.శ్రీసాయి మిత్ర 488, ఎ.శ్రీహరిణి 488, యు.యశ్వంత్ సాయి 486, కె.స్నిగ్ధ 485, ఎస్.మణి యశ్వంత్ 485, పియూష్ ఫోడికర్ 485, ఇ.రిషిక 485, డి.శ్రీహరిణి 485 వంటి అత్యుత్తమ మార్కులతో విశేష ప్రతిభ కనబరిచారన్నారు. 480 ఆ పైగా 23 మంది, 470 ఆ పైగా 63 మంది, 450 ఆ పైగా 146 మంది విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించారన్నారు. ఇంతటి ఘన విజయానికి తోడ్పడిన విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు భాష్యం ఛైర్మన్ భాష్యం రామకృష్ణ, వైస్ ఛైర్మన్ భాష్యం హనుమంతరావు, మేనేజింగ్ డైరెక్టర్ భాష్యం సాకేత్ రామ్ అభినందనలు తెలిపారు.

కల్పన కుటుంబాన్ని పరామర్శించిన వైసీపీ నేతలు

విశాలాంధ్ర-తాడికొండ : కంతేరు గ్రామ వైసీపీ ఎంపీటీసీ కల్పనా కుటుంబాన్ని వైసీపీ నేతలు మంగళవారం పరామర్శించారు. గ్రామంలో చిన్నపిల్లల మధ్య జరిగిన వివాదం న్యాయస్థానం వరకు వెళ్లిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వైసీపీ నాయకులు, కార్యకర్తలు, మహిళలపై అక్రమ కేసులు, దాడులు జరుగుతున్నాయని అన్నారు. కల్పనను అక్రమంగా అరెస్టు చేయడం తగదన్నారు. కుటుంబానికి వైసీపీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలపై డీజీపీని త్వరలో కలుస్తామని చెప్పారు. కార్యక్రమంలో మాజీ మంత్రి అంబటి రాంబాబు, మాజీ ఎంపీ మోదుగుల వేణుగోపాల్ రెడ్డి, మాజీ శాసనసభ్యులు అన్నాబత్తిన శివకుమార్, అంబటి మురళీకృష్ణ, దొంతరెడ్డి వేమారెడ్డి, వనమా డైమండ్ బాబు, గ్రామస్తులు పాల్గొన్నారు.

బుద్ధుడి జీవితం విశ్వానికి వెలుగు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : భారతీయ తత్వవేత్త, సంస్కర్త అయిన బుద్ధుడి జీవితం విశ్వానికి వెలుగైందని విశ్లేషకులు, ఇంజనీర్ ఎన్.సదాశివం అన్నారు. ఆయన జీవితం ఎందరికో ఆత్మోద్ధరణకు దారి చూపిందని కొనియాడారు. బుద్ధ పూర్ణిమ సందర్భంగా 'అరండల్‌పేటలోని అవగాహన సంస్థ కార్యాలయంలో 'బుద్ధుని బోధనలు ఇప్పటికీ అనుసరణీయమే' అన్న అంశంపై చర్చా కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సదాశివం మాట్లాడుతూ బుద్ధుడు అసామాన్యుడిగా జన్మించి సామాన్యుడిగా జీవనయాత్ర గడిపాడని, సర్వభోగాలను తృణప్రాయంగా విడిచిపెట్టి ఆధ్యాత్మిక యాత్ర చేశాడని తెలిపారు. బౌద్ధ ధర్మ సంస్థాపకుడైన బుద్ధుడు తాను గురువునని ఎప్పుడు చెప్పుకోలేదన్నారు. అవగాహన సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి మాట్లాడుతూ బుద్ధుడు భారతదేశపు మొట్టమొదటి సామాజిక విప్లవకారుడని, ఆయన బోధించిన సమానత్వ భావన, హేతువాద దృక్పథం, ప్రజాస్వామిక తత్వం ఈనాటికీ ఎంతో ప్రాసంగికతను సంతరించుకున్నాయన్నారు. బుద్ధుని బోధనల ప్రాసంగిత పెరిగే కొద్దీ బుద్ధుడు ప్రపంచ జ్యోతిగా పరిణామం చెందుతున్నాడన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు ప్రసాద్, సుబ్బారెడ్డి, జనార్ధనరావు, మురళీకృష్ణలు పాల్గొన్నారు.

రైతులకు పచ్చిరొట్ట విత్తనాలు పంపిణీ

విశాలాంధ్ర- పొన్నూరు : పంట భూమి లోని భూసారాన్ని పెంచే క్రమంలో భాగంగా రాయితీతో పచ్చిరొట్ట విత్తనాలు పంపిణీ కార్యక్రమాన్ని పొన్నూరు మండలం దొప్పలపూడి గ్రామంలోని రైతు సేవా కేంద్రంలో మంగళవారం ప్రారంభించారు. జీలుగ, 50 శాతం రాయితీతో 58 క్వింటాళ్లు, జనుము రాయితీతో 40 కింటాళ్ళు, విత్తనాలను రైతులకు అందుబాటులోకి ఉన్నాయని ఏడీఏ రామకోటేశ్వరి తెలిపారు. కార్యక్రమంలో రైతులకు సబ్సిడీపై విత్తనాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పొన్నూరు ఎలక్షన్ పోల్ మేనేజ్‌మెంట్ కోఆర్డినేటర్ మాదాల వెంకటేశ్వరరావు, రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్, మండల పార్టీ అధ్యక్షుడు బండ్లమూడి బాబురావు, గుంటూరు పార్లమెంట్ రైతు విభాగం ప్రధాన కార్యదర్శి బోర్రు రామారావు, డీసీ ప్రెసిడెంట్ గనిఫిశెట్టి రామకృష్ణ, సౌపాటి వెంకట్రావు, ఏఓ దేగల వెంకటరామయ్య, వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం ప్రారంభం

విశాలాంధ్ర-విను కొండ: వినుకొండ పట్టణంలోని గంగినేని కళ్యాణ మండపంలో కాటూరి మెడికల్ కాలేజీ మరియు రోటరీ క్లబ్ సంయుక్తంగా ఏర్పాటు చేసిన ఉచిత మెడికల్ క్యాంపును ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ఆంజనేయులు మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించాలనే ఉద్దేశ్యంతో కాటూరి మెడికల్ కాలేజీ, రోటరీ క్లబ్ చేస్తున్న ప్రయత్నం అభినందనీయమన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు మరిన్ని నిర్వహించాలని ఆయన ఆకాంక్షించారు. జీడీసీసీ చైర్మన్ మక్కెన మల్లికార్జున రావు, ఎర్రగొండపాలెం ఇన్చార్జి గూడూరు ఎరిక్షన్ బాబు, కూటమి నాయకులు, వైద్య సిబ్బంది, రోటరీ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

రైలు కింద పడి వృద్ధుడి మృతి

విశాలాంధ్ర-దాచేపల్లి: రైలు కింద పడి ఓ వృద్ధుడు (70) మృతి చెందిన సంఘటన మంగళవారం నడికుడి రైల్వే జంక్షన్ పరిధిలో జరిగింది. బందారుపల్లి, నల్ల పాడు స్టేషన్ల మధ్యలో రేపల్లె నుంచి చర్లపల్లి వెళ్లే ఎక్స్ ప్రెస్ రైలు కింద పడి ఓ గుర్తు తెలియని వృద్ధుడు మృతి చెందాడు. పోలీసులు ఘటనా స్థలాన్ని సందర్శించి పరి శీలించారు. పంచనామా నిమిత్తం మృతదేహాన్ని సత్తెన పల్లి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసినట్లు నడికుడి జీఆర్పీ ఎస్సై రోశయ్య తెలిపారు.

ఇంటర్ పరీక్షలకు 188 మంది హాజరు

విశాలాంధ్ర - దాచేపల్లి : ఇంటర్ సప్లమెంటరీ పరీక్షల్లో భాగంగా మంగళవారం ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు ఆంగ్లం సబ్జెక్టు పరీక్ష నిర్వహించారు. 196 మందికి 188 మంది హాజరుకాగా, 8 మంది గైర్హాజ రయ్యారు. చీఫ్ సూపరింటెండెంట్ బొబ్బిలి వెంకటేశ్వర్లు, డిపార్ట్ మెంటల్ ఆఫీసరు మేఘావతు శివానాయక్ పర్యవేక్షించారు.

సీబీఎస్ఈ పది పరీక్ష ఫలితాలు

విశాలాంధ్ర-దాచేపల్లి: దేశవ్యాప్తంగా జరిగిన సీబీఎస్ఈ పదో తరగతి, ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలు మంగ ళవారం విడుదలయ్యాయి. దీనిలో భాగంగానే నడికుడి దుర్గా పబ్లిక్ స్కూల్లో పదో తరగతి పరీక్షలు రాసిన 54 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. వారిలో 500 మార్కులకు పలువురికి 457, 439, 438, 437, 422 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపల్ మల్లికార్జున శాస్త్రి తెలిపారు. విద్యార్థులు, ఉపాధ్యాయ బృందాన్ని గామాలపాడు సాగర్ సిమెంట్స్ మేనేజ్ మెంట్ వర్గాలు అభినందించారు.

కిశోర వికాసంపై అవగాహన

విశాలాంధ్ర-పెద కూరపాడు: మండలం పరిధి లోని కన్నెగండ్లలో మంగళవారం కిశోర వికాసం సిజన్ ఫోర్ సమ్మర్ క్యాంప్ నిర్వహిం చారు. సూపర్వైజర్ మున్ని బాలికలకు హక్కులు, జీవన నైపుణ్యాలు, వ్యక్తిగత పరిశు భ్రతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ, ఆశా కార్యకర్తలు, కిశోర బాలికలు పాల్గొన్నారు.

జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర-నరసరావుపేట: రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జాబ్ మేళాను బుధవారం ఉదయం 9గంటలకు చిలకలూరిపేట రోడ్లో ఉన్న కృష్ణవేణి డిగ్రీ కళాశాలలో నిర్వ హిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు తెలిపారు. మంగళవారం జాబ్ మేళా గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నరసరావుపేట నియోజకవర్గ, పరిసర ప్రాంత యువతి యువకులు అందరూ ఈ జాబ్ మేళాలో పాల్గొని ఈ అవకా శాన్ని సద్వినియోగం చేసుకోవాల న్నారు. ఈ జాబ్ డ్రైవ్‌కు ఎస్.ఎస్.సి, ఇంటర్, ఐటిఐ, డిగ్రీ, బి.టెక్, డిపా ్లమా, ఫార్మసి, పి.జి విభాగాల వారు అర్హులన్నారు. 18-45లోపు వయసు గల నిరుద్యోగ యువతి యువకులు వారి బయోడేటా, ఎడ్యుకేషన్ సర్టిఫికేట్స్ జిరాక్స్, ఆధార్ నకలు మరియు పాస్ పోర్ట్ ఫొటోతో నేరుగా ఇంటర్వ్యూకు హాజరు కావచ్చన్నారు. ఈ జాబ్ మేళాకు సుమారు 20 కంపె నీలు పాల్గొంటున్నాయని, టెక్ మహేంద్ర, టెక్నో టాస్క్ బిజినెస్ సొల్యూషన్, మాస్టర్ మైండ్, గోదావరి ఆంధ్ర కర్పొరేటివ్ బ్యాంక్, ఆపెక్స్ సొల్యూషన్, వి చేంజ్ సొల్యూషన్, అక్రో సాఫ్ట్ సొలుషన్స్, హెట్రో డ్రగ్స్ వంటి కంపెనీలు హాజరౌతున్నట్లు వెల్ల డించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఈ.తమ్మాజి రావు, రామాంజనేయులు, రవీంద్ర నాయక్, రమ్య పాల్గొన్నారు.

బకాయిల వసూళ్లలో నిర్లక్ష్యం తగదు

విశాలాంధ్ర-దాచేపల్లి: విద్యుత్ బకాయిల వసూళ్ళ చేయ డంలో ఎవరైనా ఉపేక్షిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుం టామని విద్యుత్ శాఖ పల్నాడు సర్కిల్ నరసరావుపేట సీనియరు అకౌంట్స్ ఆఫీసరు వెంకటేశ్వరరావు హెచ్చరించారు. మంగళవారం దాచేపల్లిలోని విజయ భాస్కర కల్యాణ మండపంలో విద్యుత్ బకాయిలపై సమీక్ష నిర్వహించారు. దాచేపల్లి మండలం నుంచి రూ.2 కోట్లు, పిడుగురాళ్ళ మండలం నుంచి రూ.6 కోట్ల మేరకు బకాయిలు ఉన్నాయి. రెండు మండలాలకు చెందిన అధికారులు, ఉద్యోగులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ వేసవిలో వినియోగదారులకు ఇబ్బంది లేకుండా మెరుగైన విద్యు త్ను సరఫరా చేయాలని ఆదేశించారు. జూన్ నెల 30 లోపు వినియోగదారులు తమ అద నపు లోడు సర్వీసులకు గాను రూ.1250 చెల్లించి క్రమ బద్ధీకరించుకోవాలని కోరారు. ఎవరూ కూడా నిర్లక్ష్యం వహించకుండా బకాయిలను వసూలు చేయాలని ఆదేశిం చారు. మాచర్ల ఈఈ ఇన్చార్జిగా ఉన్న సింగయ్య అక్కడే పర్మినెంట్ ఈఈగా మంగళవారం నియమితులయ్యారు. ఆయనను ఘనంగా సన్మానించారు. దాచేపల్లి, పిడుగురాళ్ళ ఏడీఈలు వీరేశ్వరరావు, నాగ సురేష్ బాబు, మండలాల ఏఈఓ సందీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

17 నుంచి ఉమ్మడి గుంటూరు స్థాయి కబడ్డీ పోటీలు

విశాలాంధ్ర-చిలకలూరిపేట: ప్రముఖ కమ్యూనిస్టు నేత పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతిని పురస్కరించుకొని ఈనెల 17 18 19 తేదీలలో సీ పీ ఎం, యువజన (డివై ఎఫ్ఐ)విద్యార్థి (ఎస్ఎఫ్ఐ) సంఘాల ఆధ్వర్యంలో కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నట్లు కమిటీ ప్రతినిధులు మంగళవారం తెలిపారు . ఉమ్మడి గుంటూరు జిల్లా స్థాయిలో ఈ పోటీలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. చిలకలూరిపేటలోని తూర్పు మాలపల్లిలోని చంద్రమౌళి పార్క్ క్రీడా మైదానంలో మూడు రోజులు పాటు ఫ్లడ్ లైట్ల వెలుగులో నైట్ మ్యాచ్ ఏర్పాటు చేసినట్లు వివరించారు. విజేతలకు 19వ తేదీన నిర్వహిం చనున్న సుందరయ్య వర్ధంతి సభలో ప్రథమ బహుమతిగా రూ.20 వేలు, ద్వితీయ బహుమతిగా రూ.15వేలు, తృతీయ బహుమతిగా రూ. 10వేలు, నాలుగవ బహుమతిగా రూ. ఐదువేలు అందజేయనున్నట్లు పేర్కొన్నారు. పోటీలో పాల్గొనే క్రీడాకారులకు ఉచిత భోజన, వసతి సదుపా యాలను కల్పిస్తామన్నారు. ఉమ్మడి గుంటూరు జిల్లా పరిధిలోని కబడ్డీ క్రీడాకారులు తమ తమ జట్లతో పోటీలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ప్రతి జట్టులో11 మంది క్రీడాకారులు మాత్రమే ఉండాలని, ఒక జట్టులో క్రీడాకారుడు మరో జట్టులో ఆడేందుకు వీలులేదన్నారు. క్రీడాకారుడు 85కేజీల బరువు మించరాదని తెలిపారు. ఆసక్తి గల క్రీడాకారులు తమ జట్లను ఈ నెల 16వ తేదీ శు క్రవారం మధ్యాహ్నం 12 గంటలలోపు నమోదు చేసుకోవా లని తెలిపారు. వివరాలకు సాతులూరి హనుమంతరావు 9849794238, ఆంజనే యరాజు 9573067224, సాతులూరి ప్రకాష్ 99633739 96, సాతులూరి బెంజమిన్ 8688745866 సంప్రదించాలని తెలిపారు.

గ్రామాలలో కిశోరీ వికాసం

విశాలాంధ్ర-రొంపిచర్ల: మండలంలో మంగళవారం ఐసిడి యస్ ఆధ్వర్యంలో కిశోరీ వికాసం కార్యక్రమం జరిగింది. మండలంలోని వడ్లమూడివారిపాలెం, రామిరెడ్డిపాలెం, మాచ వరం, నల్లగార్లపాడు, రొంపిచర్ల, అన్నవరం, ఆరేపల్లి ,విప్పర్ల గ్రామాలలో గల అంగన్వాడీ కేంద్రాలలో కిశోరీ వికాసం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఆయా గ్రామాలలో కిశోరీ బాలికలకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్, పోస్కో చట్టం గురించి అవగాహన కలిగించారు. ఆయా గ్రామాలలో కిశోరీ వికాసం ర్యాలీ నిర్వహించారు. సిడిపిఓ సిహెచ్ ఉమామహేశ్వరీ, ఐసిడియస్ సూపర్ వైజర్లు షమీమ్ సుల్తానా, దేవి, అంగన్వాడీ టీచర్లు, కిశోర బాలికలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

క్యాన్సర్ నిర్ధారణ వైద్య శిబిరానికి విశేష స్పందన

విశాలాంధ్ర-చిలకలూరిపేట: దేశంలో మధ్యవయసు స్త్రీలు చాలా ఎక్కువగా గర్భాశయ ముఖద్వార క్యాన్సర్,రొమ్ము క్యాన్సర్‌కు బలౌతున్నారని ఒమేగా హాస్పిటల్ రేడియేషన్ అంకాలజిస్ట్ డాక్టర్ గీతా రుక్మిణి చెప్పారు. మంగ ళవారం రామకృష్ణ మెమోరియల్ నర్సింగ్ హోమ్, ఇన్నర్‌వీల్ క్లబ్ అఫ్ చిలకలూరిపేట సంయుక్త ఆధ్వ ర్యంలో, ఒమేగా కాన్సర్ హాస్పిటల్ సహకారంతో ఉచిత కాన్సర్ నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. ఈ శిబిరానికి విశేష స్పందన లభించింది. పట్టణ, పరిసరాల ప్రాంతాల నుంచి మహిళలు విశేషంగా తరలివచ్చారు. మహిళలకు డాక్టర్ గీతా రుక్మిణి అవ గాహన కల్పిస్తూ క్యాన్సర్లపై అవగా హన లేకపోవడం వల్ల అవి ఎన్నో జీవి తాలకు శాపంగా మారుతున్నాయ న్నారు. తొలినాళ్లలో గుర్తించలేకపోవ డంతో ఏటా ఎంతోమంది మహిళలు వీటి బారిన పడి ప్రాణాలు కోల్పోతు న్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సర్వైకల్ (గర్భాశయ ముఖద్వార) క్యాన్సర్ మహిళలకు ఎక్కువగా సోకే క్యాన్సర్లలో నాలుగోదన్నారు. ఇన్నర్‌వీల్ క్లబ్ అధ్యక్షురాలు గట్టు సరోజిని మాట్లాడుతూ మారుతున్న జీవనశైలి కారణంగా మహిళల్లో పెరుగుతున్న గర్భాశయ ముఖద్వారా క్యాన్సర్లు, రొమ్ము కాన్సర్లు కేసులు పెరుగుతున్నా యని వీటిగురించి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. అనంతరం మహిళలకు పరీక్షలు నిర్వహించారు. డాక్టర్ వెల్లటూరి రాణి ఆధ్వర్యంలో నిర్వహించిన శిబిరంలో పాపస్మియేర్ టెస్టులు, మామోగ్రామ్ టెస్టులు నిర్వ హించారు. సీనియర్ గైనకాలజిస్టులు డాక్టర్ కందిమల్ల జయమ్మ ,డాక్టర్ కొల్లా హేమంతి దేవి ,డాక్టర్ లావు అరుణ మహిళలకు వచ్చే పలు వ్యాధుల గురించి, తీసుకోవాల్సిన జాగ్రత్తల నుంచి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ వి పెద్దబ్బాయి, డాక్టర్ ప్రఫుల్లదేవి, డాక్టర్ నాగ హర్షిత, డాక్టర్ రేష్మ, డాక్టర్ శ్వేత, ఇన్నర్‌వీల్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు గట్టు సరోజిని, నార్నె జయలక్ష్మి, రామకృష్ణ మెమోరియల్ హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

వైకుంతపురం సీపీఐ శాఖ కార్యదర్శిగా రామం విశ్వనాథం

విశాలాంధ్ర-అమరావతి: మండల పరిధిలోని వైకుం టపురం గ్రామంలో ఏర్పాటు చేసిన సీపీఐ శాఖ మహా సభలో నూతన నాయక త్వాన్ని ఎన్నుకున్నారు ఈ సందర్భంగా సీపీఐ శాఖ కార్యదర్శిగా బంధవి రామం విశ్వనాథం, కార్యవర్గ సభ్యులుగా నందూరు జోజి కర్రి ఆరోగ్యం, చిన్న చెంచు వెంకన్న ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కార్యక్రమంలో సీపీఐ నియోజవర్గ నాయకులు మునగోటి శ్రీనివాస రావు, బైరా పట్నం రామకృష్ణ, శరణం విజయ, కారంపూడి చెన్నకేశవరావు తదితరులు పాల్గొన్నారు.

న్యాయవాది పేరయ్య వర్ధంతి

విశాలాంధ్ర-వినుకొండ: న్యాయవాది మక్కెన పేరయ్య 4వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మక్కెన పేరయ్యను స్మరించుకుంటూ, అందరివాడుగా గుర్తింపు పొందారని, అందర్నీ ఆప్యాయంగా పలకరించే వారిని పలువురు సీనియర్ న్యాయవాదులు గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాద సంఘం అధ్యక్షుడు ఎం.శ్రీనివాసరావు, సెక్రటరీ పి గౌస్ మొహిద్దిన్ ఖాన్, జాయింట్ సెక్రెటరీ ఎన్.శేఖర్ బాబు, ట్రెజరర్ వి.శివ శంకర్ బాబు, సీని యర్ న్యాయవాదులు పి.జె.లూకా, ఎన్.రామ కోటేశ్వర రావు, పి.సైదారావు, టి.హనుమంతరావు, వై.శ్రీనివాస రావు, ఏజీపీ ఎం.జ్ఞానేశ్వర్ రావు, కే చెన్నకేశవరెడ్డి, జె తిరుపతిరావు, బి శ్రీనివాసులు, ఎం ఎలిషా బాబు,ఎన్ రమణారావు, ఏం సీతారామాంజనేయులు, ఆర్ బాబు, డి.విజయ్, డి.నాగరాజు, ఎం.చంటి, ఎంపీ అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

యాచకుడికి అంత్యక్రియలు

విశాలాంధ్ర-వినుకొండ: అనాధ శవాలకు సంప్ర దాయ బద్ధంగా అంత్యక్రి యలు చేస్తూ మానవ సేవా సమితి సభ్యులు మానవత్వం చాటుకుంటున్నారు. వినుకొండ పట్టణంలో ఎన్నో ఏళ్లుగా యాక్షిస్తూ జీవిస్తున్న ఓ అనాధ వృద్ధుడు ఆదివారం వడదెబ్బకు గురై శివయ్య స్తూపం సెంటర్‌లో సొమ్మసిల్లి అపస్మారక స్థితిలో పడిపోయారు. యాచకుడి పరిస్థితిని గుర్తించిన మానవ సేవా సమితి అధ్యక్షులు పివి సురేష్ బాబు స్పందించారు. ఆ వృద్ధ యాచకుడిని ఆస్పత్రికి తరలించి వైద్యం చేయించారు. చికిత్స పొందుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో సోమవారం ఉదయం మృతి చెందాడు. ఎవరూ లేని అనాధ యాచకుడికి దహన సంస్కారాలు చేసేందుకు సభ్యులందరూ ముందుకు వచ్చారు. దహన సంస్కారం పూర్తి చేశారు. మానవతా దృక్పథంతో చేస్తున్న సేవలకు ప్రజలు అభివాదం చేస్తున్నారు. కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి చామర్తి భవాని శంకర్, సభ్యులు నాగార్జున (డీజే), జాబీర్, శ్రావణ కుమార్ (బన్నీ) తదితరులు పాల్గొన్నారు.

'టెలీ మానస్'పై అవగాహన

విశాలాంధ్ర-మంగళగిరి : ఇందిరానగర్ యూపీహెచ్‌సీ సెంటర్‌లో మంగళగిరి ఎయిమ్స్ హాస్పటల్ ఆధ్వర్యంలో మంగళవారం జాతీయ టెలీ హెల్త్ ప్రోగ్రామ్ జరిగింది. ఎయిమ్స్ హాస్పిటల్ సైకాలజిస్ట్ డాక్టర్ శ్రావణి నేతృ త్వంలో టెలి మానస్‌పై ఆశా వర్కర్లకు, ఏఎన్ఎంలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రావణి మాట్లాడుతూ జాతీయ టెలీ మెంటల్ హెల్త్ వారి ఆధ్వర్యంలో టోల్ ఫ్రీ నెంబర్‌తో టెలీ మానస్ అనే ప్రోగ్రాం నిర్వహిస్తుందని అన్నారు. మానసిక సమస్య లతో బాధపడుతున్న వారు మీ సమీపంలో ఉన్న సైకా లజిస్ట్ డాక్టర్‌చే ఉచిత వైద్య పరీక్షలు పొందవచ్చన్నారు.

భైరవునిపాడులో బయల్పడిన విజయనగర కాలపు విగ్రహం

పురావస్తు పరిశోధకుడు డా. ఈమని శివనాగిరెడ్డి

విజయవాడ: పల్నాడు జిల్లా, మాచర్ల మండలం, భైరవుని పాడులో క్రీ.శ. 16వ శతాబ్దికి చెందిన చిన్న వీరభద్రుని శిల్పం బయల్పడిందని పురావస్తు పరిశోధకుడు, ప్లీచ్ ఇండియా, సీఈవో, డా. ఈమని శివనాగిరెడ్డి చెప్పారు. అదే గ్రామానికి చెందిన మున్నంగి జగన్నాథం ఇచ్చిన సమాచారం మేరకు ఆయన మంగళ వారం నాడు భైరవునిపాడులో శివాలయంలో భద్రపరిచిన ఆ విగ్రహాన్ని పరిశీలించారు. 12 అంగుళాలు ఎత్తు, 6 అంగుళాలు వెడల్పు, 2 అంగుళాల మందంతో, కుడి చేతుల్లో కత్తి, బాణం, ఎడమ చేతుల్లో ధనసు, డాలు, తలపై జటా మకుటం ధరించి, పీఠంపై త్రిభంగిమలో నిలబడి ఉన్న వీరభద్రుడు శిల్పం విజయనగర శైలి లో తీర్చిదిద్దబడిందని ఆయన చెప్పారు. ప్రస్తుతం శివాలయంలో ఉన్న ఈ శిల్పం జగన్నాథంకు, పాత శివాలయం సమీపంలో పొలాల్లో ముళ్లపొదల్లో కూరుకుపోయి, తల వరకు మాత్రమే కనపడగా విగ్రహాన్ని పైకి తీసి భద్రపరిచినట్లు తనతో చెప్పారని శివనాగిరెడ్డి అన్నారు. చారిత్రక ప్రాధాన్యత గల ఈ విగ్రహాన్ని గుర్తించి భద్రపరిచిన జగన్నాథంను శివనాగిరెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో బుద్ధవనం డిజైన్ ఇంచార్జ్ డి.ఆర్. శ్యాంసుందర్రావు పాల్గొన్నట్లు ఆయన చెప్పారు.

భూసమీకరణపై గ్రామసభ

విశాలాంధ్ర-తుళ్లూరు : మండలంలోని హరిశ్చంద్రపురంలో మంగళవారం భూ సమీకరణ అంశంపై గ్రామసభ నిర్వహించారు. సభలో స్థానిక ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొంతమంది రైతులు మాట్లాడుతూ రాజధాని అమరావతికి చట్టబద్ధత కల్పించాలని, ముందు భూములిచ్చిన రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని అన్నారు. కొమ్మినేని సత్యనారాయణ అనే రైతు మాట్లాడుతూ ఇప్పటికీ భూములిచ్చిన రైతులు పడుతున్న ఇబ్బందులు తాము పడేందుకు సిద్ధంగా లేమని అన్నారు. తనకు 30 ఎకరాల పొలం ఉందని, రాజధానికి ఇచ్చేందుకు సుముఖంగా లేనని అన్నారు. ముందుగా భూములిచ్చిన రైతులను బాగుచేశాక మా వద్దకు వస్తే ఆలోచిస్తామన్నారు. దీనిపై ఎమ్మెల్యే మాట్లాడుతూ రాజధానికి చట్టబద్ధత కల్పించే అంశాన్ని ప్రభుత్వం కేబినెట్లో తీర్మానించి కేంద్ర ప్రభుత్వానికి పంపడం జరిగిందని చెప్పారు. రాజధానికి ఖచ్చితంగా చట్టబద్ధత వస్తుందని చెప్పారు. అంతర్జాతీయ స్థాయి రాజధాని నిర్మాణం కోసం చంద్రబాబు ప్రణాళికలు సిద్ధం చేశారన్నారు. రైతులకు ఏ సమస్య వచ్చినా సీఎం వద్దకు వెళ్లి పరిష్కరిస్తానని చెప్పారు. సీఆర్డీఏ, ఇతర అధికారులు చేసే కొన్ని తప్పులు ప్రభుత్వ సంకల్పాన్ని ప్రభావితం చేయకూడదని అన్నారు. రైతుల అనుమానాలను నివృత్తి చేస్తామన్నారు. ఎమ్మెల్యే ప్రసంగం తరువాత కూడా కొంతమంది రైతులు అభ్యంతరాలు, అనుమానాలను వెలిబుచ్చారు. కార్యక్రమంలో తహశీల్దార్ సుజాత పాల్గొన్నారు.

ప్రమాదంలో కూలీల మృతిపై జీవీ దిగ్భ్రాంతి

విశాలాంధ్ర - వినుకొండ : నియోజకవర్గం లోని శివాపురం వద్ద జరిగిన ఘోర రోడ్డుప్రమాదంలో నలుగురు వ్యవసాయ కూలీలు మృతిచెందడం పట్ల చీఫ్ విప్, స్థానిక ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంలో మృతి చెందిన వారిలో ఎర్రగొండపాలెం గడ్డమీద పల్లెకు చెందిన పగడాల రామ్ రెడ్డి (40), సుబ్బమ్మ (30), జొన్నగిరి రామాంజి (35), అంకమ్మ (30) ఉన్నారు. ప్రమాద సమాచారం తెలిసిన వెంటనే హుటాహుటినా ఆస్పత్రికి వచ్చిన ఆయన క్షతగాత్రులను పరామర్శించి మృతుల కుటుంబాలకు ప్రగాఢ సంతాపం ప్రకటించారు. బాధిత కుటుంబాలను ప్రభుత్వం అన్నివిధాల ఆదుకుంటుందని, వారికి వర్తించే ప్రభుత్వ పథకాల ద్వారా సాయం అందిస్తామని హామీ ఇచ్చారు. మంగళవారం ఉదయం 9 గంటల సమయంలో వినుకొండ మండలం శివాపురం వద్ద రెండు వాహనాలు ఢీకొనడంతో ఈ భారీ ప్రమాదం చోటుచేసుకుంది. బొప్పాయి వాహనంలో ఉన్న కూలీల్లో ముగ్గురు ఘటనాస్థలిలో మృతి చెందగా.. ఆస్పత్రికి తరలిస్తుండగా మరొకరు చనిపోయారు. మృతులు, బాధితులు ప్రకాశం జిల్లా యర్రగొండపాలెం మండలం గడ్డమీదపల్లికి చెందిన వ్యవసాయ కూలీలు. వినుకొండ ప్రభుత్వ ఆస్పత్రిలో క్షతగాత్రులకు వైద్య సేవలు అందిస్తున్నారు. ఈ ప్రమాద సమాచారం తెలిసిన వెంటనే ఆస్పత్రికి వెళ్లిన చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు, తెలుగుదేశం పార్టీ యర్రగొండపాలెం బాధ్యుడు గూడూరి ఎరిక్షన్ బాబు, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు, ఆర్డీవో మధులత మృతదేహాలను సందర్శించి సంతాపం తెలిపారు. అనంతరం చీఫ్ విప్ జీవీ మాట్లాడుతూ. ప్రమాదం జరిగిన వెంటనే అధికారులు వేగంగా స్పందించి క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించారని తెలిపారు. మంత్రి నారా లోకేష్ కూడా స్పందించి ఫోన్ చేశారని, సహాయక చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారని, అలాగే తనకు కూడా సమాచారం అందించారన్నారు. ప్రమాదంలో చనిపోయిన వారికి కేంద్ర ప్రభుత్వం తరపున కూడా రూ.1.50 లక్షల చొప్పున సాయం అందుతుందని చెప్పారన్నారు. మృతుల కుటుంబాలకు మనోధైర్యాన్ని ఇవ్వాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు జీవీ ఆంజనేయులు చెప్పారు. ఆర్డీవో మధులత మాట్లాడుతూ ప్రమాదంలో గాయపడిన బాధితులకు ఉన్నత వైద్యం అందిస్తున్నామని తెలిపారు. ఎలాంటి వైద్యం సాయం కావాలన్నా తక్షణమే అందించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారని చెప్పారు. తెలుగుదేశం పార్టీ యర్రగొండపాలెం బాధ్యుడు గూడూరి ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ ప్రమాదం జరిగిన వెంటనే ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు, అధికారులు ఆస్పత్రికి వచ్చి బాధితులను పరామర్శించి ధైర్యం చెప్పారని తెలిపారు. ఈ ప్రమాదాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లామని, ముఖ్యమంత్రి కార్యాలయం దృష్టికి కూడా తీసుకెళ్లినట్లు వెల్లడించారు. ప్రకాశం జిల్లా కలెక్టర్, అధికారులకు కూడా తెలియజేశామన్నారు. ప్రభుత్వం తరపున రావాల్సిన సాయాన్ని త్వరగా అందేలా సీఎం దృష్టికి తీసుకెళ్లి బాధిత కుటుంబాలకు న్యాయం జరిగేలా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

పిడుగురాళ్ల నవీకరణపై ఎమ్మెల్యే ప్రత్యేక దృష్టి

పట్టణ మేధావులతో మేధోమధనం

విశాలాంధ్ర - పిడుగురాళ్ల : పట్టణ ప్రధాన కూడళ్లలో వాటర్ ఫౌంటెన్లు.. సెంటర్ డివైడర్లపై లైటింగ్..ప్రతి ఇంటికి తాగునీరు.. విజ్ఞానం, వినోదం..వ్యాయామంకు అనువుగా ఉండేలా 10 ఎకరాల విస్తీర్ణంలో గ్రీనరీ ఉట్టిపడేలా నందమూరి తారక రామారావు బృందావనం పార్క్ నిర్మాణం.. పట్టణంలో రోడ్లు, డ్రైన్లు ఇలా పట్టణాభివృద్ధిపై ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. పిడుగురాళ్ల పురపాలక అభివృద్ధిపై వివరిస్తూ పట్టణంలోని మేధావులతో మంగళవారం సాయంత్రం మేధోమధనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తన 30 ఏళ్ల రాజకీయ జీవితంలో పిడుగురాళ్ల అంటే మక్కువ ఉందన్నారు. పట్టణ నవీకరణలో చేపట్టే అభివృద్ధి పనులను వివరిస్తూ ఇది తన కలల ప్రాజెక్టుగా అభివర్ణించారు. పిడుగురాళ్లకు బైపాస్లో రెండు వైపులా సుందరమైన పౌంటైన్ ల నిర్మాణంతో పాటు సెంటర్ డివైడర్ పై లైటింగ్ సౌకర్యం మొక్కల పెంపకంకు ప్రాధాన్యమిస్తున్నామన్నారు. బుగ్గవాగు నుంచి గ్రావిటీ ద్వారా పిడుగురాళ్ల పట్టణానికి తాగునీటిని తీసుకువచ్చేందుకు సుమారు రూ.300 కోట్లు మంజూరు అయినట్లు తెలిపారు. రాబోయే 30 ఏళ్లకు పట్టణంలో పెరిగే జనాభాను అంచనా వేసి తాగునీటిని నిరంతరం అందించేలా ప్రాజెక్టు రూపకల్పన చేశామన్నారు. అలాగే జానపాడు రోడ్ లో రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణం ప్రారంభం కాబోతుందని త్వరితగతిన అభివృద్ధి పనులన్నీ పూర్తి చేసి నయా పిడుగురాళ్లను ప్రజలకు అందిస్తామని ఎమ్మెల్యే ధీమా వ్యక్తం చేశారు. ఎంపిక చేసిన పనులపై పట్టణంలోని వైద్యులు, న్యాయవాదులు వ్యాపార వర్గాల నుంచి అవసరమైన సలహాలను స్వీకరించి వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామన్నారు. సమావేశంలో పట్టణంలోని ప్రముఖ వైద్యులు న్యాయవాదులు వ్యాపారులు తోపాటు ఉమ్మడి పార్టీ నాయకులు మహిళలు పాల్గొన్నారు.

కొండవీటికోట అభివృద్ధికి సహకరించాలి: ప్రత్తిపాటి

విశాలాంధ్ర-చిలకలూరిపేట: గొప్ప సాంస్కృతిక, చారిత్రాత్మక ప్రాముఖ్యత కలి గిన కొండవీటి కోట అభివృద్ధికి సహకరించాలని, ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతికి అతిసమీపంలో ఉన్న కోట ప్రాంతం సహజసిద్ధమైన సరస్సులతో ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యకలాపాలకు అనువైన ప్రదేశమని, అలాంటి ప్రాంత అభివృద్ధిపై కేంద్రం ప్రత్యేక దృష్టి పెట్టాలని కేంద్ర పర్యాటకమంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ ను మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు కోరారు. ఎంపీ లావు కృష్ణదేవరాయలుతో కలిసి మంగళవారం ఢిల్లీలో కేంద్రమంత్రిని కలిసిన ప్రత్తిపాటి చిలకలూరిపేట నియోజకవర్గానికే తలమానికంగా నిలిచే కొండవీడు కోట ప్రాశస్త్యాన్ని, దాని అభివృద్ధి ఆవశ్యకతను షెకావత్ కు వివరించారు. జాతీయ, అంతర్జాతీయ పర్యాటకులను ఆకర్షించడమే లక్ష్యంగా కొండవీడు ప్రాంతానికి తొలుత ఇన్ క్రెడిబుల్ ఇండియా, దేఖో అప్నా దేశ్ విభాగాల కింద విస్తృత ప్రచుర్యం కల్పించాలని ప్రత్తిపాటి కేంద్రమంత్రిని కోరారు.

టిఫిన్ వికటించి 5గురికి అస్వస్థత

టీడీపీ నాయకుల పరామర్శ

విశాలాంధ్ర-మాచర్ల : ఇడ్లీ బండిపై టిఫిన్ చేసిన ఐదుగురు వ్యక్తులు అస్వస్థతకు గురైన ఘటన పట్టణంలోని రింగురోడ్డు సెంటర్లో మంగళవారం ఉదయం చోటు చేసుకుంది. అందిన వివరాల ప్రకారం పట్టణంలోని 9వ వార్డుకు చెందిన దాసరి ప్రకాష్, జగన్నాథం మల్లి ఖార్జునరావు, జగన్నాథం చైతన్య, జగన్నాథం నరహరి, దాసరి ఇశ్రాయేలు అనే 5 గురు యువకులు మంగళవారం ఉదయం సాగర్ రోడ్డులోని బిఎస్ఎన్ఎల్ టవర్ ఎదురుగా ఉన్న పద్మజ టిఫిన్ సెంటర్ (గోపి హోటల్)లో ఇడ్లీ దోశ తిని ఇంటికి వెళ్ళారు. వీరిలో దాసరి ప్రకాష్ కు మొదట వాంతులు విరేచనాలు అయ్యాయి. ఆ తరువాత ఒకరి తర్వాత ఒకరు వాంతులు విరేచనాలు చేసుకుంటుండడంతో కుటుంబ సభ్యులు హుటాహుటిన ప్రవేట్ వైద్యశాలకు తరలించి చికిత్స చేయించారు. విషయం తెలుసుకున్న మున్సిపల్ చైర్మన్ షేక్ మధార్ తనయుడు నాగూర్ బాష, తెదేప నాయకులు గట్ల కోటిరెడ్డి, కౌన్సిలర్ జగన్నాథం, శివయ్యలు పరామర్శించారు. అదే టిఫిన్ సెంటర్ లో ఇటీవల మరి కొంతమంది యువకులు అస్వస్థకు గురైనట్లు సమాచారం. ఇప్పటికైనా ఫుడ్ సేఫ్టీ అధికారులు తనిఖీలు నిర్వహించాలని పలువురు పట్టణవాసులు కోరుతున్నారు.

వసతి గృహాల్లో మలాథియాన్ పిచికారి

విశాలాంధ్ర-తెనాలి : వసతి గృహాలలో దోమల నివారణకై మలాథియాన్తో పిచికారి చేయించినట్లు తెనాలి ఇన్చార్జ్ సహాయ మలేరియా అధికారి వంగల పున్నారెడ్డి తెనాలి పట్టణంలోని వివిధ వసతి గృహాలలో ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణముగా దోమల నివారణకై స్థానిక మలేరియా డిపార్ట్మెంట్ సహకారంతో మలాథియాన్ మందును పిచికారి చేశారు. ఈ కార్యక్రమంలో తెనాలి పట్టణ మలేరియా సబ్ యూనిట్ అధికారి శ్రీకంఠఉమాకాంత్, ఆరోగ్యవిస్తరణాధికారి అందె బాల చంద్రమౌళి, హాస్టల్ వార్డెన్లు పి.చింతయ్య, సుజాత, ప్రిన్సిపల్ డాక్టర్ బండి విజయ కుమార్ పాల్గొన్నారు.

దస్తావేజు పోయినది

గుంటూరు సిటీ, లక్ష్మీపురం 3వ లైను, డోరు నెం. 5-89-21/1 కాపురస్తులు ఆవుల సదాశివ కుమార్ గారి భార్య ఆవుల గౌతమి (సెల్: 9394154466) అను నేను తెలియజేయునది. నా పేరిటకు శ్రీ నల్లపాడు సబ్ రిజిస్ట్రార్ వారి కార్యాలయములో రిజిస్టరు కాబడిన విక్రయ దస్తావేజు నెం.2670/2003 ఒరిజినల్ను ది.18-04-2025న ఇన్నర్రింగురోడ్డు లోని విల్సిన్ హోటల్ నుండి గోరంట్లకు జిరాక్స్ నిమిత్తం ఆటోలో వెళ్ళుచుండగా మార్గమధ్యములో పోయినది. ఎవరికైనా దొరికిన యెడల పై చిరునామాలో తెలియజేయగలరు.

పోలీసులపై రజని విమర్శలు రాజ్యాంగ వ్యతిరేకం : యాగంటి

విశాలాంధ్ర- మాచర్ల : కేసు నమోదైన వ్యక్తిని అరెస్టుకు ప్రయత్నించిన చిలకలూరిపేట సిఐ సుబ్బ నాయుడు పై మాజీ మంత్రి విడదల రజని విమర్శలు గుప్పించటం నేరం, రాజ్యాంగ వ్యతిరేకమని మాచర్ల మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ యాగంటి మల్లికార్జునరావు అన్నారు. మంగళవారం ఆయన కార్యాలయంలో మాట్లాడుతూ రజని తన పిఏ అరెస్టు విషయంలో పోలీసులతో వ్యవహరించిన తీరు వారి మనోధైర్యాన్ని దెబ్బతీసినట్లుగా ఉందన్నారు. బాధ్యతగా వ్యవహరించాల్సిన మాజీ మంత్రి ఆ దిశలో కనబడలేదన్నారు. నిందితుడిని కార్లలో ఎలా తిప్పుతారో మాజీ మంత్రి సమాధానం చెప్పాలన్నారు. పిఏ ను అరెస్టు చేస్తే మాజీ మంత్రి ఎందుకు భయపడుతున్నారో ప్రజలకు అర్థం కావడం లేదన్నారు. అక్రమ అరెస్టు లంటూ మాజీ మంత్రి రజనీ మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందన్నారు. అరెస్టు విషయంలో నిబద్ధత, రాజ్యాంగబద్ధంగా సీఐ సుబ్బ నాయుడు వ్యవహరించారని, మహిళ కానిస్టేబుల్ ద్వారా విడదల రజినీని తప్పుకోవాలని సూచనలు చేసిన విషయం వీడియోలో రాష్ట్ర ప్రజలందరూ చూశారన్నారు.వైసీపీ హయాంలో ఐదేళ్లపాటు ఆ పార్టీ నాయకులు పోలీసులను భయపెట్టి ఎలా వ్యవహరించారో గుర్తు చేసుకోవాలన్నారు. కూటమి ప్రభుత్వంలో కక్ష సాధింపు చర్యలుండవన్నారు. పిఎను అడ్డం పెట్టుకొని అక్రమ దందాలు నడిపిన వైనం వాస్తవం కాదా అని ఆయన ప్రశ్నించారు. సీఐతో పాటు పోలీసు వ్యవస్థను అవమానించేలా మాట్లాడుతున్న రజని ధోరణి మార్చుకోవాలని లేకపోతే ప్రజలు బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు.

సార్వత్రిక సమ్మె జయప్రదానికి కరపత్రాల పంపిణీ

విశాలాంధ్ర-తాడేపల్లి : గ్రామీణ ప్రాంతాలలో నివసించే 60 సంవత్సరాలు నిండిన పేదలకు పది వేల రూపాయల పింఛను అందజేయాలని ఏపీ రైతు సంఘం గుంటూరు జిల్లా అధ్యక్షులు జొన్న శివశంకరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎంటీఎంపీ పరిధిలోని చిర్రావూరు గ్రామంలో మంగళవారం ప్రజా సంఘాల నాయకులు ఈ నెల 20వ తేదీన జరుగు సార్వత్రిక సమ్మె జయప్రదానికై కరపత్రాల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మంగళగిరి మండల నాయకులు ఎం.పకీరయ్య, గ్రామ నాయకులు బొప్పన గోపాలరావు, దోకిపర్తి రాజేంద్ర బాబు, వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు పరిమిశెట్టి శివ నాగేశ్వరరావు, కౌలు రైతు సంఘం నాయకులు పల్లపాటి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

ఆర్ఐ వంశీకృష్ణ బాధ్యతలు

విశాలాంధ్ర -పెదకూరపాడు : మండల తహశీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్‌గా వంశీకృష్ణ మంగళవారం బాధ్యతలు చేపట్టారు. గతంలో రాజుపాలెం సీనియర్ అసిస్టెంట్గా పనిచేసిన ఆయన పదోన్నతి పై పెదకూరపాడు ఆర్ఐగా బాధ్యతలు చేపట్టారు. రెవెన్యూ పరమైన సమస్యలు సత్వరమే పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని ఆయన అన్నారు. అనంతరం వీఆర్వోలు, సిబ్బంది ఆయనకు అభినందనలు తెలిపారు.

ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి సభ్యుడు దుర్గాప్రసాద్‌కు నివాళి

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : విజయనగరం జిల్లా ఏఐఎస్ఎఫ్ సహాయ కార్యదర్శి, రాష్ట్ర సమితి సభ్యుడు దుర్గాప్రసాద్‌కు ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బందెల నాసర్‌జీ మంగళవారం నివాళులర్పించారు. గుంటూరు మల్లయ్యలింగంభవన్‌లో ఏఐఎస్ఎఫ్ గుంటూరు జిల్లా సమితి ఆధ్వర్యంలో మంగళవారం దుర్గాప్రసాద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి శశి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే



విశాలాంధ్ర-వెల్దుర్తి : ఈ ఏడాది వెలువడిన పది పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించిన మాచర్ల కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులు, పాఠశాల ఉపాధ్యాయులను ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి క్యాంపు తన కార్యాలయంలో మంగళవారం ఘనంగా అభినందించారు. విద్యార్థులు ఏకాగ్రతతో విద్యాభ్యాసం చేసినప్పుడే అత్యుత్తమ ఫలితాల సాధనకు సాధ్యమవుతుందన్నారు. అనంతరం అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు ఎమ్మెల్యే సన్మానించి స్కూల్ మెమెంటోలను అందచేశారు. ప్రిన్సిపాల్ హనుమంతరావు యాజమాన్యం రామకృష్ణ, శ్రీధర్ గుప్తా, సదాశివ రాజు, హరీష్ చంద్ర, పాఠశాల సిబ్బంది సైదారావు, అంజయ్యనాయక్, శ్రీ లక్ష్మీరెడ్డి, సిబ్బంది, విద్యార్థులు, వారి తల్లితండ్రులు పాల్గొన్నారు.

సీపీఐ పోరాటాల్లో భాగస్వాములు కావాలి

విశాలాంధ్ర-అమరావతి: ప్రజా పాలన వ్యవస్థ సరైన మార్గంలో నడిపించేందుకు సీపీఐ నిర్వహించే ప్రజా పోరాటాల్లో ప్రజలు భాగస్వాములు కావాలని పెదకూరపాడు నియోజవర్గ సీపీఐ కార్యదర్శి మునగోటి శ్రీనివాసరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు బైరా పట్నం రామకృష్ణ, ఏరియా నాయకులు శరణం విజయ పిలుపునిచ్చారు మండల పరిధిలోని వైకుంటపురం గ్రామంలో ఏర్పాటుచేసిన ఆ పార్టీ శాఖ మహా సభలో పాల్గొని ప్రసంగించారు. సభకు మండల సీపీఐ కార్యదర్శి కారంపూడి చెన్నకేశవరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ ఎన్నికల వాగ్దానాలు కేంద్ర ప్రభుత్వంతో పాటు రాష్ట్ర ప్రభుత్వ విధానాలు లోపా భూయిష్టంగా ఉన్నాయని అన్నారు. ఎన్నికల ప్రణాళికలో సూపర్ సిక్స్ విధానాన్ని యుద్ధ ప్రాతిపదికన అమలు చేయాలని కోరారు. రాష్ట్రంలో ఇటు కార్మికులు అటు రైతులు, నిరుద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను యుద్ధ ప్రాతిపదికన పరిష్కార మార్గం వైపు తీసు కెళ్లేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. సమావేశంలో నందూరు జోజి దేవయ్య ఆరోగ్య రావు తది తరులు ప్రసంగించారు మహాసభ ముందు సీపీఐ జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. సమావేశంలో సీపీఐ సభ్యులు కార్యకర్తలు పాల్గొన్నారు.

సీహెచ్ఓల సమస్యలు న్యాయబద్ధమైనవే

నిరవధిక సమ్మెలో ఏఐటీయూసీ నాయకులు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : గ్రామీణ ప్రాంతాల్లోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌లో పని చేస్తున్న కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు వృత్తిపరంగా తాము ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం నిమిత్తం చేపట్టిన నిరవధిక సమ్మె మంగళవారంతో 16వ రోజుకు చేరిందని ఏపీ ఎంసీపీ గుంటూరు జిల్లా అధ్యక్షురాలు టి.ప్రవళిక, జిల్లా జనరల్ సెక్రటరీ పల్లపాటి లింగరాజు పేర్కొన్నారు. తాము చేపట్టిన నిరవధిక సమ్మెకు ఏఐటీయూసీ గుంటూరు జిల్లా సెక్రటరీ మేడా హనుమంతరావు, జిల్లా అధ్యక్షులు ఆకిటి అరుణ్‌కుమార్, ఏఐటీయూసీ నగర అధ్యక్షులు రావుల అంజిబాబు పాల్గొని తమ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా మేడా హనుమంతరావు, ఆకిటి అరుణ్‌కుమార్ మాట్లాడుతూ సీహెచ్ఓల వేతన సవరణ అంశంకానీ, పెండింగ్ బకాయిలు అనేవి న్యాయబద్ధమైనవేనన్నారు. గత 6 సంవత్సరాలుగా వారికి ఒక్క రూపాయి కూడా వేతనం పెంచకపోవడం దారుణమని దుయ్యబట్టారు. న్యాయబద్ధమైన సీహెచ్ఓల సమస్యలను ఇప్పటికైనా ప్రభుత్వం పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం టి.ప్రవళిక, పల్లపాటి లింగరాజు మాట్లాడుతూ గత 15 రోజులుగా చేస్తున్న నిరవధిక సమ్మె అనంతరం సీహెచ్ఓల సమస్యలు పరిష్కరించేందుకు ఏపీ ఎన్‌జీజీఓ రాష్ట్ర అధ్యక్షులు శివారెడ్డి, సెక్రటరీ విద్యాసాగర్ సెక్రటేరియట్‌లోని మెడికల్ విభాగం సెక్రటరీని కలిసినట్లు తెలిపారు. వారి న్యాయమైన సమస్యలు త్వరితగతిన పరిష్కరించాలని శివారెడ్డి వారిని కోరారు. స్పందించిన హెల్త్ సెక్రటరీ రెండు రోజుల్లో ఏపీ ఎంసీపీ నాయకులతో సమావేశం ఏర్పాటు చేసి వారి సమస్యలు తెలుసుకుని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. ఆశా యూనియన్ రాష్ట్ర, జిల్లా ప్రధాన కార్యదర్శులు రమణ, లక్ష్మి, నెల్లూరు జిల్లా ఏపీ ఎంసీపీ కో-ఆర్డినేటర్ షేక్ ఆదిల్‌లు సీహెచ్ఓలకి తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని పేర్కొన్నారు. నిరవధిక సమ్మెలో ఏపీ ఎంసీపీ ట్రెజరర్ సంధ్య, జిల్లా నాయకులు జ్యోత్స్న, జహీర్, అబ్దుస్, భాస్కర్, కీర్తి, అనిత, జిల్లాలోని కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ పాల్గొన్నారు.

వైసీపీ నాయకుడికి మాతృవియోగం

విశాలాంధ్ర-రొంపిచర్ల: వైసిపి నాయకులు మేడికొండ రవీంద్రనాథ్ రెడ్డి మాతృమూర్తి చిన్నమ్మ (75) మంగళవారం అనారోగ్యం అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న నరసరావుపేట మాజీ శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఆమె పార్థీవ దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. వైసిపి రైతువిభాగం పల్నాడు జిల్లా అధ్యక్షులు అన్నెం పున్నారెడ్డి, వైసిపి మండల కన్వీనర్ కురుగంటి శ్రీనివాసరెడ్డి, మాజీ సర్పంచ్ పడాల చక్రారెడ్డి, మార్కెట్ యార్డ్ మాజీ ఛైర్మన్ పచ్చవ రవీంద్రబాబు, వైసిపి మండల నాయకులు రమణారెడ్డి, బీరం భాస్కర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

20న జరిగే సమ్మెలోకి సివిల్ సప్లయిస్ కార్మికులు

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : దేశవ్యాప్తంగా కేంద్ర కార్మిక సంఘాల పిలుపులో భాగంగా ఈ నెల 20వ తేదీన జరిగే సమ్మెలో ఉమ్మడి గుంటూరు జిల్లాలోని సివిల్ సప్లయిస్ కార్మికులు పాల్గొననున్నట్లు ఆంధ్రప్రదేశ్ స్టేట్ సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ హమాలీ(ముఠా) వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి రావుల అంజిబాబు తెలిపారు. ఈ మేరకు సివిల్ సప్లయిస్ గుంటూరు జిల్లా మేనేజర్ గిడ్డి లక్ష్మీను మంగళవారం కలిసి సమ్మె నోటీసు అందజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షులు కోట్ల మరియదాసు, నాయకులు చిలకనాగరాజు, ఎం.పెద్ద కోటేష్ తదితరులు పాల్గొన్నారు.
నోట్: ఈ వార్తను ఫొటోతో ప్రచురించగలరు

మహిళా లోకానికి స్ఫూర్తి మాదల శకుంతల

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : మహిళా లోకానికి స్ఫూర్తి మాదల శకుంతల అని మాదల రత్నగిరి బాబు అన్నారు. మంగళవారం మాదల శకుంతల ప్రథమ వర్ధంతి కార్యక్రమం స్థానిక తారక రామ నగర్‌లోని మాదల శకుంతల-భాస్కర్ నర్సింగ్ కళాశాల ఆవరణలో జరిగింది. ఈ సందర్భంగా మాదల శకుంతల కుమారుడు రత్నగిరి బాబు, మనవడు మాదల చైతన్య, శ్రీరామ్‌ల ఆధ్వర్యంలో సుమారు 500 మంది వృద్ధులు, నిరాశ్రయులకు భోజనం అందించారు. అదే విధంగా పారిశుద్ధ్య కార్మికులకు మాజీ ఎమ్మెల్సీ రాయపాటి శ్రీనివాస్ వస్త్రాలు పంపిణీ చేశారు. మాదల రత్నగిరి బాబు, చైతన్య, శ్రీరామ్‌లు మాట్లాడుతూ మాదల శకుంతల పేద ప్రజల కోసం ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించారన్నారు. పేద ప్రజల కష్టాలను ఆమె కష్టాలుగా భావించే వారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పాటిబండ్ల శివాజీ, డాక్టర్ పూజ, కుటుంబ సభ్యులు, నర్సింగ్ కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయ విస్తరణకు కృషి చేయాలి : రామారావు

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : రాష్ట్రంలో ప్రకృతి వ్యవసాయ విస్తరణకు అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని రైతు సాధికార సంస్థ ఛీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ బి.రామారావు స్పష్టంచేశారు. గుంటూరులోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో ప్రకృతి వ్యవసాయంపై మూడు రోజుల పాటు ఏర్పాటు చేసిన రాష్ట్ర స్థాయి శిక్షణా కార్యక్రమం మంగళవారం ప్రారంభమైంది. రాష్ట్ర వ్యాప్తంగా రైతు సేవ కేంద్రాలలో పనిచేసే వీఏఏ(విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్లు), వీహెచ్ఏ(విలేజ్ హార్టీకల్చర్ అసిస్టెంట్లు)లకు ప్రకృతి వ్యవసాయంపై సంపూర్ణ అవగాహన కల్పించే ఉద్దేశ్యంతో శిక్షకులను తయారు చేయడం కోసం ఈ శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. రాష్ట్రంలోని 26 జిల్లాల నుంచి వచ్చిన వ్యవసాయ శాఖకు చెందిన అధికారులు, రైతు సాధికార సంస్థ సిబ్బంది పాల్గొన్నారు. రాష్ట్ర స్థాయి శిక్షణ ముగిసిన అనంతరం ఇక్కడ శిక్షణ పొందిన శిక్షకులు జిల్లాలలో డివిజన్ స్థాయిలో శిక్షణా కార్యక్రమాలను ఏర్పాటు చేసి రైతు సేవ కేంద్రంలో పనిచేసే సిబ్బందికి శిక్షణ ఇస్తారు. ఈ సందర్భంగా శిక్షణా కార్యక్రమ ప్రారంభోపన్యాసంలో సీఈఓ రామారావు మాట్లాడుతూ రాష్ట్రంలో 11.60 లక్షల మంది రైతులు 13 లక్షల ఎకరాల్లో ప్రకృతి వ్యవసాయం విధానాలు అనుసరిస్తున్నారని, నేషనల్ రిసోర్స్ ఆర్గనైజేషన్‌గా గుర్తించబడ్డ రైతు సాధికార సంస్థ ప్రపంచ స్థాయిలో గుర్తింపు పొందినదని అన్నారు. ప్రకృతి వ్యవసాయం వల్ల రైతుల సంక్షేమంతో పాటు ప్రజల ఆరోగ్యం, నేల ఆరోగ్యం కూడా మెరుగుపడుతుందని అన్నారు. విత్తన దశ నుంచి విత్తనం వరకు రైతులు ప్రకృతి వ్యవసాయం చేసేలా కృషి చేయాలని అన్నారు. మూడు రోజుల శిక్షణలో నేర్చుకున్న అంశాలను గ్రామ స్థాయి వరకు చిత్తశుద్ధితో తీసుకువెళ్లాలని సూచించారు. ఈ సందర్భంగా రైతు సాధికార సంస్థ సీనియర్ కన్సల్టెంట్ డీవీ రాయుడు మాట్లాడుతూ వ్యవసాయం సంక్షోభంలో ఉందనే విషయం అందరికీ తెలుసునని, ప్రకృతి వ్యవసాయంను ప్రత్యామ్నాయంగా రైతులందరి చెంతకు తీసుకువెళ్ళి రైతులకు ఆర్థిక తోడ్పాటు అందించాలని అన్నారు. మహిళా సంఘాల సహకారంతో గతంలో కూడా సుస్థిర వ్యవసాయం కోసం కృషి చేయడం జరిగిందని, రైతులందరినీ ప్రకృతి వ్యవసాయంలోకి తీసుకురావాలని పిలుపునిచ్చారు. ప్రకృతి వ్యవసాయంపై అనేక పరిశోధనలు జరుగుతున్నాయని గుర్తుచేశారు. వ్యవసాయ శాఖ కమిషనర్ కార్యాలయం నుంచి హాజరైన డిప్యూటీ డైరెక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గ్రామ స్థాయిలో అందరూ కలిసికట్టుగా కృషి చేస్తే ప్రకృతి వ్యవసాయంను మరింత సమర్థవంతంగా అమలు చేయవచ్చునని తెలి పారు. ఈ మూడు రోజుల శిక్షణా కార్యక్రమంలో మీలోని సందేహాలను నివృత్తి చేసుకోవాలని శిక్షకులకు సూచించారు. ఈ సందర్భంగా ప్రకృతి వ్యవసాయం వెనుక దాగిఉన్న సైన్స్‌పై రైతు సాధికార సంస్థ ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ టి.విజయ్ కుమార్ చేసిన వీడియో ప్రసంగం ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో రైతు సాధికార సంస్థ సీనియర్ థి మాటిక్ లీడ్‌లు గోపీచంద్, చంద్రశేఖర్, థి మాటిక్ లీడ్ చక్రవర్తి, సీనియర్ కన్సల్టెంట్‌లు రామచంద్రం, రవిచంద్ర, రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

శక్తి పంప్స్ (ఇండియా) లిమిటెడ్ ఎఫ్‌వై 25లో రూ. 25 వేల మిలియన్ల ఆదాయ మైలురాయిని దాటింది

విశాలాంధ్ర- విజయవాడ (లబ్బీపేట) : శక్తి పంప్స్ (ఇండియా) లిమిటెడ్ మార్చి 31, 2025తో ముగిసిన త్రైమాసికం ఆర్థిక సంవత్సరానికి ఆర్థిక ఫలితాలను ప్రకటించిందని సంస్థ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. శక్తి పంప్స్ (ఇండియా) లిమిటెడ్ చైర్మన్ దినేష్ పాటిదార్, కంపెనీ పనితీరుపై మాట్లాడుతూ "అన్ని కీలక మెట్రిక్స్‌లలో గణనీయమైన వృద్ధితో గుర్తించబడిన %ఖీ%25లో అద్భుతమైన ఆర్థిక పనితీరును నివేదించడం మాకు సంతోషంగా ఉందన్నారు. మేము మా అత్యధిక ఆదాయం రూ. 25,162 మిలియన్లు అని నివేదించామన్నారు. ఈ ఆకట్టుకునే టాప్‌లైన్ వృద్ధి మా దేశీయ ఎగుమతి వ్యాపారాలలో బలమైన ప్రదర్శనల ద్వారా నడపబడిందన్నారు. కార్యాచరణ సామర్థ్యాలపై మా అచంచలమైన దృష్టి ద్వారా లాభదాయకత మార్జిన్‌లు మరింత బలపడ్డాయన్నారు. స్వీకరించ దగిన రోజులను తగ్గించే మా సామర్థ్యంలో మా ఆర్థిక వివేకం ప్రతిబింభిస్తుందన్నారు. ఎగుమతి వ్యాపారం బలమైన పనితీరును ప్రదర్శిస్తూనే ఉందన్నారు. మా ప్రస్తుత ఆర్డర్ బుక్ మహారాష్ట్ర, రాజస్థాన్ హర్యానా వంటి రాష్ట్రాల నుండి కొనసాగుతున్న ఇన్‌ఫ్లోలతో పాటు, మధ్యప్రదేశ్ పంజాబ్ వంటి వివిధ ఇతర రాష్ట్రాలలో ఆర్డర్‌ల కోసం మేము చురుకుగా బిడ్ చేసామన్నారు. ఈ రాష్ట్రాల్లో మా బలమైన ఉనికి మరియు మార్కెట్ వాటా గణనీయమైన కొత్త ఆర్డర్‌లను పొందేందుకు మాకు వీలు కల్పిస్తుందని మేము విశ్వసిస్తున్నామన్నారు. మా వ్యూహాత్మక కార్యక్రమాలు, బలమైన ఆర్డర్ బుక్ కార్యాచరణ శ్రేష్ఠతపై దృష్టి పెట్టడం రాబోయే సంవత్సరాల్లో మా వృద్ధి మరియు విజయాన్ని నడిపిస్తాయన్నారు

పంచాయతీకి సిమెంటు బల్లలు వితరణ

విశాలాంధ్ర-పమిడిముక్కల: వైఎస్సార్ సీపీ నాయకుడు, కృష్ణాపురం ఉప సర్పంచ్ యార్లగడ్డ శివ నాగమల్లేశ్వర రావు తన సొంత ఖర్చులతో పంచాయతీ కి పది సిమెంటు బల్లలు రూ.50 వేల తో వితరణ చేశారు.ఈ సందర్భంగా గ్రామస్తులు పంచాయతీ సభ్యులు అభినందించారు.

రిక్షా కార్మికులకు వస్త్రాలు బహుకరణ

విశాలాంధ్ర-కూచిపూడి : కృష్ణాజిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు, మొవ్వ మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు నన్నపనేని వీరేంద్ర పుట్టినరోజు వేడుకలను పురస్కరించుకొని మంగళవారం కూచిపూడి లో 25 మంది రిక్షా కార్మికులకు నూతన వస్త్రాలను బహుకరించారు. వీరేంద్ర తరఫున కూచిపూడి గ్రామ కమిటీ అధ్యక్షుడు వెంపటిగోపాలకృష్ణ, కోశాధికారి పామర్తి శివకుమార్, ఉపాధ్యక్షుడు ఓరుగంటి నాగరాజు, బూత్ కో కన్వీనర్ పామర్తి పాండు రంగారావు,నన్నపనేని యువసేననేతకోటేశ్వరరావు (పెడసనగల్లు) తదితరులు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు.

బాలికలు ఉన్నత విద్యావంతులుగా ఎదగాలి

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ మండలంకాజ-7వ అంగ న్వాడి కేంద్రంలో మంగళవారం కిశోరి వికాసం-వేసవిశిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిస్ట్రిక్ట్ లీగల్ కం ప్రొబిషన్ ఆఫీసర్ వి శైలజ పాల్గొని బాలికలు క్రమశిక్షణతో కూడినఉన్నతవిద్యా నైపుణ్యాలు తోపాటు నాయకత్వ లక్షణాలు(కెరీర్ గైడెన్స్)అలవరచుకొని ఉన్నతలుగాఎదగాలని పిలుపునిచ్చారు. అలాగే బాలల హక్కులుపోక్సో చట్టంపై అవగాహన కల్పించారు. చైల్డ్ లైన్ 1098 టోల్ ఫ్రీ నెంబర్ గురించి 15 నుంచి 18 సంవత్సరాలలోపుకౌమర దశలో ఉన్న కిషోర్ బాలికలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మొవ్వ సెక్టార్ సూపర్వైజర్ ఏనుగు పుణ్యవతి, వాసవ్యమహిళా మండలి ప్రోగ్రాం కోఆర్డినేటర్ సిహెచ్ ఉషారాణి, మహిళా పోలీస్ కే రాజ్యలక్ష్మి, అంగన్వాడీ కార్యకర్తలు బి.రజితారాణి, టీ రజిత, ఆశా వర్కర్ కే శారద పాల్గొన్నారు.

మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ

విశాలాంధ్ర-గుడివాడ : ఎన్టీఆర్ స్టేడియం వాకర్స్ క్లబ్ గుడివాడ ఆధ్వర్యంలో క్లబ్ మేనేజింగ్ ట్రస్టీ లింగం చిట్టిబాబు మరదలు నాదెండ్ల వెంకట కృష్ణవేణి జ్ఞాపకార్థం మంగళవారం స్థానిక కెనరా బ్యాంక్ ఎదురుగా ఉచిత మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అంతర్జాతీయ 204 జిల్లా గవర్నర్ ఎలక్ట్, క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు లోయ ఈశ్వర వెంకటేశ్వరరావు, క్లబ్ అధ్యక్షుడు కోన రామారావు, కార్యదర్శి దిమ్మిటి శ్రీనివాసరావు, కోశాధికారి తమ్మినేని రామ్మోహన్రావు, బొప్పన కుటుంబరావు, మున్నలూరి రామకృష్ణ, పొన్నూరు సత్యనారాయణ, కొమరవోలు రామకృష్ణ, కందిపల్లి సూరి, కూరాకుల శ్రీ విష్ణు, మారడాని వెంకటేశ్వరరావు, మసిముక్కు వెంకటేశ్వరరావు, సాయిబాబు, పి.కామేశ్వర రావు, మేకల లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు. మంగళవారం మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో కూచిపూడి వెంకటేశ్వరరావు, నాగరత్నంల దంపతుల జ్ఞాపకార్థం వారి కుటుంబసభ్యులు ఉచిత మజ్జిగ పంపిణీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు దండమూడి సీతారాం స్వామి, చైర్మన్ వేణుగోపాల్‌రావు, నిమ్మకూరి జలమయ్య, మానవతా సభ్యులు బచ్చు రాధాకృష్ణ, ఘంటసాల వెంకటేశ్వరరావు, మెరుగుమాల బ్రహ్మయ్య, గుడివాడ శాఖ అధ్యక్షులు అన్నపురెడ్డి గోపిరెడ్డి పాల్గొన్నారు.

ఆరోగ్య నిపుణులు సిఫార్సు చేసే ఆరోగ్యకరమైన స్నాక్స్ ఎంపికలు

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): ఇరు భోజనాల మధ్య సమయంలో కలిగే ఆకలి, బరువు పట్ల అమిత జాగ్రత్త పడేవారికి అడ్డంకిగా నిలుస్తుంది. కానీ స్నాక్స్ సరిగా తింటే అది సమస్య కాదు. అది బరువు తగ్గడానికి అవసరమైన మద్దతు కూడా ఇస్తుందని పోషకాహార నిపుణులు డాక్టర్ రోహిణి పాటిల్ వెల్లడించారు. బాదం, పండ్లు , కూరగాయలు వంటి పోషకాలు అధికంగా ఉండే ఆహారాలను నియంత్రిత భాగాలలో తీసుకోవడం ద్వారా, ఆహారాన్ని ఆస్వాదిస్తూనే ఆరోగ్య లక్ష్యాలతో ట్రాక్‌లో ఉండటం సాధ్యమవుతుందని వివరించారు. గుప్పెడు బాదం, మూంగ్ దాల్ చిల్లా, మొలకలు భేల్, దోసకాయ సలాడ్‌తో పనీర్ క్యూబ్స్, వేయించిన శనగలు ఆరోగ్యకరమైన స్నాక్స్ ఎంపికలుగా ఉన్నాయి.

రాజకీయాలకు కొత్త అర్ధం చెప్పిన ఎమ్మెల్యే వెనిగండ్ల : అబూ

విశాలాంధ్ర-గుడివాడ : రాజకీయాలకే కొత్త అర్థం చెప్పేలా గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ప్రజా సేవ చేస్తున్నారని, దురదృష్టవశాత్తు గతంలో రాముపై చేసిన వ్యాఖ్యలకు తాను భేషరత్తుగా క్షమాపణ చెబుతున్నానని వైఎస్ఆర్సిపి మైనార్టీ కృష్ణాజిల్లా అధ్యక్షుడు మహమ్మద్ ఖాసీం(అబూ) పేర్కొన్నారు. ఎమ్మెల్యే రాము చేసిన సేవలను కొనియాడుతూ అబూ సోషల్ మీడియా ద్వారా వీడియో సంచలనం రేకెత్తించింది. తాను నమ్మిన కొడాలి నాని ఎవరికీ కనబడకుండా ఎక్కడో ఉన్నారని, వైసీపీ పార్టీలో కార్యకర్తలు ఎవరికి చెప్పుకోవాలో కూడా తెలియని పరిస్థితి ఉండడంతోనే రాజకీయ సన్యాసం తీసుకుంటున్నట్లు అబూ ప్రకటించారు. ఎన్నికల అనంతరం ఓడిన, గెలిచిన ప్రజలకు కనబడకుండా తిరిగే నాయకులు ఉంటారన్నారు. కొందరు నాయకులు అయితే ఓడిపోతే పారిపోతారని, కానీ వెనిగండ్ల రాము గుడివాడ ప్రజల కోసం చేస్తున్న సేవ ఎంతో గొప్పదని అబూ అన్నారు. వెమ్మెల్యే రాముపై గతంలో నేను చేసిన వ్యాఖ్యలకు చింతిస్తున్నానని, ఆయనకు, కుటుంబ సభ్యులకు, టిడిపి నాయకులకు క్షమాపణ చెబుతున్నానని అబూ తెలిపారు.

ఆక్రమణలకు గురువుతున్న ఎన్ఎస్పి కాల్వ

విశాలాంధ్ర- కంచికచర్ల: పరిటాల గ్రామానికి చెందిన రైతులు మంగళ వారం నాగార్జునసాగర్ ప్రాజెక్టు డి ఈ కి సాగర్ జలాల కోసం దరఖాస్తు చేశారు. 400 ఎకరాలు భూమి సాగులో ఉండగా రైతులు సాగర్ జలాలు రాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గతంలో పలుసార్లు అధికారులకు అర్జీ చేయడం జరిగిందని కానీ మాకు ఎటువంటి ఉపయోగం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో అర్జీ పెట్టినప్పుడు కొంతమేర సర్వే చేసినప్పటికీ దానికి పూర్తిగా పరిష్కారం చూపలేదన్నారు. కొంతమంది రాతి క్వారీ యజమాను లు వారి ఇష్టారాజ్యంగా భారీ వాహనాలతో ఎన్ఎస్పి కాలవలను తవ్వి మట్టిని అమ్ముకొని కాలువను ఆక్రమించారని అయినప్పటికీ ఎన్నెస్పీ అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోలేదని అన్నారు. వారి సొంత ఆస్తి వలె ఉపయోగించుకున్నారు. కొంతమంది క్వారీ యజమానులు మట్టి అమ్ముకునే విషయమై గతంలో అధికారుల దృష్టికి, కలెక్టర్ గారి దృష్టికి కూడా తీసుకెళ్లడం జరిగిందని అయినప్పటికీ మా సమస్య పరిష్కరించలేదని ఇప్పటికైనా అధికారులు స్పందించి ఎన్ఎస్పి కాల్వను బాగు చేసి మాకు సాగునీరు అందేలా చూడాలని విన్నవించుకుంటున్నారు.

సీబీఎస్ఈ ఫలితాల్లో శ్రీచైతన్య ప్రతిభ

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): విజయవాడ గాయత్రి నగర్ శ్రీ చైతన్య ఇంటర్నేషనల్ ఒలంపియాడ్ స్కూల్ పదవ తరగతి విద్యార్థులు సీబీఎస్ ఈ ఫలితాల్లో ప్రతిభ కనబరిచారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు మంగళవారం స్కూల్ ప్రాంగణంలో అభినందించారు. స్కూల్ యాజమాన్యం, ఈజీఎం మద్దినేని కృష్ణ విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా మద్దినేని మురళీకృష్ణ మాట్లాడుతూ స్కూల్ నుంచి 120 మంది పరీక్షలు రాసార న్నారు. 500 మార్కులను గాను తమ విద్యార్థి టీ.మిథిలేష్, ఎస్‌కే.అఫ్సీన్‌లు 492 మార్కులు సాధించారన్నారు. 490 పైగా ముగ్గురిని, 480 పైగా మార్కులు సాధించిన ఆరుగురిని, 100శాతం ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు, వారి విజయానికి కృషి చేసిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ప్రిన్సిపాల్ యు. రజిత మాట్లాడుతూ పట్టుదల, కృషి, సాధన ఉంటే ఏ విజయాన్నైనా సాధించవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఐ పద్మ, డీఎన్.రామకృష్ణ, విద్యార్థులు పాల్గొన్నారు.

పచ్చిరొట్ట విత్తనాల పంపిణీ ప్రారంభం

విశాలాంధ్ర-చల్లపల్లి : ప్రభుత్వం 50శాతం సబ్సిడీపై రైతులకు అందించే పచ్చిరొట్ట విత్తనాల పంపిణీని మంగళ వారం చల్లపల్లి మండలంలో ప్రారంభించారు. మంగళాపురం గ్రామ పంచాయతీ కార్యాలయంలో రైతులకు జనుము, జీలుగ విత్తనాలను పంపిణీ చేశారు. సర్పంచ్ డొక్కు నాగేశ్వరరావు, ఏవో జి.సాయి సింధులు రైతులకు విత్తనాలను అందచేశారు. తొలివిడతగా 89 క్వింటాళ్లు జీలుగ, 55 క్వింటాళ్లు జనుము విత్తనాలు రాగా, గ్రామాల్లో రైతులకు 50శాతం సబ్సిడీపై పంపిణీ చేయనున్నట్లు ఏవో తెలిపారు. పిల్లిపెసర విత్తనాలు రావాల్సి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వీఏవో పి.దుర్గామల్లేశ్వరరావు పాల్గొన్నారు.

లైంగిక వేధింపులు తీవ్రమైన నేరం

విశాలాంధ్ర-పమిడిముక్కల: బాలికలపై లైంగిక వేదింపులు తీవ్రమైన నేరము గా పరిగణించి ఫోక్సో చట్టం ప్రకారం వేరువేరు శిక్షలు పడుతాయని ఐసిడిఎస్ సూపర్వైజర్ బి.ఉషా తెలిపారు.పమిడిముక్కల సెక్టార్ పరిధిలోని మేడూరు శివారు ముతరాసిపాలెం గుర్రాలలంక లలో కిశోరి వికాస కార్యక్రమం జరిగింది. ఆమె మాట్లాడుతూ 18 సంవత్సరాల లోపు పిల్లలకు వివాహాలు చేయటం నేరమని దీనిని తల్లిదండ్రులు అవగాహన కలిగి ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జి.అనూష, శ్రవంతి పి.మోహినీ కుమారి ఎన్.శీరీష విజయ నిర్మల,పి.వి.రమణ డి.వి. లక్ష్మి కిశోరి బాలికలు పాల్గొన్నారు.